అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 93962 18955



epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 175 | 20-09-2026 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00





## హెచ్-1బీ వీసాపై ట్రంప్ కీలక నిర్ణయం..

హెచ్-1బీ వీసా విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ వీసాకు సంబంధించిన లక్ష డాలర్ల చెల్లింపు నిబంధనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో ఏడాది పాటు పొడిగించారు. 2025లో తీసుకొచ్చిన ఈ నిబంధన ఈ నెలలో ముగియాల్సి ఉంది. తాజాగా దీనిని 2027 సెప్టెంబర్ 21 వరకు పొడిగించారు,. విదేశీ ఉద్యోగులను హెచ్-1బీ కేటగిరీ కింద అమెరికాలోకి తీసుకురావాలంటే వారి పిటిషన్‌తో పాటు లక్ష డాలర్ల చెల్లింపు అవసరమయ్యేలా ట్రంప్ 2025 సెప్టెంబర్‌లో నిబంధన తీసుకొచ్చారు. ఏడాది పాటు ఈ నిబంధన అమల్లో ఉంటుందని అప్పట్లో ప్రకటించారు. అయితే తాజాగా ఆ నిబంధనను మరో ఏడాది పాటు పొడిగించారు. 2025లో ఈ నిబంధన అమల్లోకి వచ్చిన తర్వాత అవుట్ సోర్సింగ్ ఇస్తున్న కంపెనీల హెచ్-1బీ రిజిస్ట్రేషన్లు 92 శాతం తగ్గాయని అమెరికా ప్రభుత్వం పేర్కొంది

# వికసిత్ భారత్ లక్ష్యంలో తెలంగాణ కీలక పాత్ర: భట్టి విక్రమార్క

హైదరాబాద్,

**వికసిత్ భారత్ లక్ష్య సాధనలో తెలంగాణ రాష్ట్రం కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుతం తెలంగాణ వాటా ఉన్న స్థాయి నుంచి 5 శాతం నుంచి 10 శాతానికి పెంచే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.**

ఇందుకోసం కేవలం ప్రభుత్వ రుణాలపై ఆధారపడే విధానానికి పరిమితం కాకుండా ప్రైవేట్, సంస్థాగత పెట్టుబడులను పెద్ద ఎత్తున సమీకరించే దిశగా చర్యలు చేపడుతున్నామని వివరించారు. రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలను తీసుకురావడంతో పాటు యువతకు మెరుగైన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ యువతే రాష్ట్రానికి అతిపెద్ద బలమని, వారి నైపుణ్యాలు, ప్రతిభను వినియోగించుకునేలా ఆర్థికాభివృద్ధి, ఉపాధి రంగాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకూ సమతుల్య అభివృద్ధి ఫలాలు అందేలా విధానాన్ని అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. సుమారు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయడం ద్వారా భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కొత్త ఆర్థిక, పారిశ్రామిక అవకాశాలను సృష్టించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రైవేట్ పెట్టుబడుల సమీకరణకు మరింత ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. దేశాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు కేంద్రం.. రాష్ట్రాలు సహకార సమాఖ్య స్ఫూర్తితో కలిసి పనిచేయాలని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కేంద్రం--రాష్ట్రాల మధ్య సమన్వయం, పెట్టుబడుల ప్రోత్సాహం, యువతకు అవకాశాల కల్పనతో తెలంగాణను వేగవంతమైన ఆర్థికాభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.



## రేవంత్-కేటీఆర్ మైత్రి ఏంటో ప్రజలకు తెలుసు: బండి సంజయ్




సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య మైత్రి ఏంటో ప్రజలకు తెలుసన్నారు. సర్వే నంబర్లతో సహా చెప్పి కేటీఆర్ బాధపడకుండా ఉండేలా డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. కొత్తగా పొలిటికల్ డ్రామాలు చేస్తూ ఎంపీలు, ఎమ్మెల్సీలను పంపి తమాషాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. వాళ్లు వెళ్లేది ఎందుకు హద్దులు కొలవడానికా అని ప్రశ్నించారు. ఏఐసీసీకి ముడుపులు ముట్టక సమస్య సైడ్ ట్రాక్ అవుతోందని అన్నారు.



## కర్ణాటక పర్యటనలో అమిత్ షాకు అస్వస్థత

కర్ణాటక పర్యటనలో ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం అస్వస్థతకు గురయ్యారు. దీంతో హుబ్బళ్లిలో ముందుగా నిర్ణయించిన కార్యక్రమానికి ఆయన హాజరు కాలేకపోయారు. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతో ఆయన హోటల్‌కే పరిమితమయ్యారు.హుబ్బళ్లిలోని కేఎల్ఈ జగద్గురు గంగాధర్ మహాస్వామిగళు మూరుసవిర్మఠ్ మెడికల్ కాలేజీ నూతన భవనాన్ని, 1,200 పడకల కేఎల్ఈ హాస్పిటల్ అండ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్‌ను అమిత్ షా ప్రారంభించాల్సి ఉంది. రూ.700 కోట్ల వ్యయంతో ఈ మెడికల్ కాలేజీ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమం నిమిత్తం షెడ్యూల్ ప్రకారమే శుక్రవారం రాత్రి ఆయన హుబ్బళ్లి చేరుకుని ఒక హోటల్‌లో బస చేశారు.అయితే, శనివారం ఉదయం ఆయన అనారోగ్యానికి గురికావడంతో ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. అమిత్ షా గైర్హాజరీలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక వైద్య విద్యా శాఖ మంత్రి శరణ్ ప్రకాశ్ పాటిల్, మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.




## బీజేపీ న్యాయ పోరాటం వల్లే దానంపై అనర్హత వేటు: కిషన్ రెడ్డి

పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి, బీఆర్ఎస్‌లో కేసీఆర్.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారని ఆరోపించారు.

## 'నాలాపై జన్వాడ ఫాంహౌస్ నిర్మాణం'..




జన్వాడ ఫాంహౌస్‌పై కాంగ్రెస్ ఎంపీలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫాంహౌస్ నిర్మాణానికి అనుమతులు లేవని, నాలాపై ఫాంహౌస్‌ను కట్టారంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈరోజు(శనివారం) కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేల బృందం జన్వాడ ఫాంహౌస్‌కు వెళ్లింది. ఈ సందర్భంగా ఫాంహౌస్ భూములను ప్రజాప్రతినిధుల బృందం పరిశీలించింది.



## ఎర్రవల్లిలో మూడో రోజు ముమ్మరంగా కొనసాగుతున్న భూముల రీ-సర్వే


వార్త 2లో





## హాఫీజ్‌పేట్ ఘటన.. హోంగార్డ్ ఆనంద్‌పై వేటు

## కేసీఆర్ కుటుంబ సభ్యుల భూముల విచారణపై కట్టుబడి ఉన్నాం: మహేశ్ గౌడ్




మాజీ సీఎం కేసీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యుల భూముల విచారణపై కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఢిల్లీలో ఏబీఎన్‌తో మహేశ్ కుమార్ గౌడ్ ఈరోజు (శనివారం) మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌కు సెండాఫ్ చెప్పడానికి ఢిల్లీకి తాము వచ్చామని తెలిపారు. కేసీఆర్ కుటుంబ భూముల వ్యవహారంపై అధికారుల విచారణ కొనసాగుతోందని చెప్పారు.

# ఢిల్లీలో అంతర్జాతీయ పర్యావరణ సదస్సు..





## 'పీఎం సూర్యఘర్' పథకం విజయవంతం

## 50 లక్షల ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు

## ఆధునిక వాతావరణ సవాళ్లకు భారత్ పరిష్కారాలు

## అత్యంత పొడవైన రైలు భారత్‌లోనే

## ప్రధాని నరేంద్ర మోదీ

**ఇంటర్నెట్ డెస్క్: అక్షరకలం ప్రతినిధి**

దేశ రాజధాని ఢిల్లీలో అంతర్జాతీయ పర్యావరణ, వాతావరణ సదస్సు ప్రారంభమైంది. 'ది ఫ్యూచర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ అండ్ క్లైమేట్ డైనమిక్స్' పేరుతో నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ప్రధాని నరేంద్ర మోదీ శనివారం విజ్ఞాన్ భవన్‌లో ప్రారంభించారు. ఈ సదస్సును జాతీయ హరిత న్యాయస్థానం (ఎన్‌జీటీ) సెప్టెంబర్ 19, 20 తేదీల్లో నిర్వహిస్తోంది. ఈ అంతర్జాతీయ సదస్సులో భారత్‌తో పాటు 17 దేశాలకు చెందిన ప్రముఖ న్యాయమూర్తులు, న్యాయ ప్రతినిధులు పాల్గొంటున్నారు ఈ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ.. 'పీఎం సూర్యఘర్' పథకం విజయవంతమైందని, 50 లక్షల ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు ఏర్పాటయ్యాయని అన్నారు. ఆధునిక వాతావరణ సవాళ్లకు భారత్ పరిష్కారాలు అందిస్తోందన్నారు. అలాగే ప్రపంచంలోనే అత్యంత పొడవైన రైలు భారత్‌లోనే ఉందని పేర్కొన్నారు. ఇక, భారత్‌లో ఈవీ విప్లవం రావాల్సి ఉందని అన్నారు. కర్బన ఉద్గారాల విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలను అనవసరంగా నిందిస్తున్నారని, అభివృద్ధి చెందిన దేశాల తలసరి కర్బన ఉద్గారాలు భారత్‌తో పోలిస్తే ఆరు రెట్లు ఎక్కువగా ఉన్నాయని మోదీ చెప్పారు . ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న పర్యావరణ, వాతావరణ సవాళ్లపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చించనున్నారు . పర్యావరణ విధానాల రూపకల్పన, అమలు, పర్యవేక్షణలో ఉన్న లోపాలను గుర్తించడంతో పాటు వివిధ దేశాల్లో అనుసరిస్తున్న విధానాలు, ఉత్తమ పద్ధతులపై అనుభవాలను పంచుకోనున్నారు. వాతావరణ న్యాయం, జీవవైవిధ్యం, పర్యావరణ చట్టాలు, పునరుత్పాదక ఇంధనం, అడవుల పరిరక్షణ, పర్యావరణ పరిపాలన వంటి అంశాలపై సదస్సులో సాంకేతిక సమావేశాలు నిర్వహిస్తున్నారు.

# హెచ్-1బీ వీసాపై ట్రంప్ కీలక నిర్ణయం..

## మరో ఏడాది పాటు లక్ష డాలర్ల ఫీజు..

**ఇంటర్నెట్ డెస్క్:**

హెచ్-1బీ వీసా విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ వీసాకు సంబంధించిన లక్ష డాలర్ల చెల్లింపు నిబంధనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో ఏడాది పాటు పొడిగించారు. 2025లో తీసుకొచ్చిన ఈ నిబంధన ఈ నెలలో ముగియాల్సి ఉంది. తాజాగా దీనిని 2027 సెప్టెంబర్ 21 వరకు పొడిగించారు,. విదేశీ ఉద్యోగులను హెచ్-1బీ కేటగిరీ కింద అమెరికాలోకి తీసుకురావాలంటే వారి పిటిషన్‌తో పాటు లక్ష డాలర్ల చెల్లింపు అవసరమయ్యేలా ట్రంప్ 2025 సెప్టెంబర్‌లో నిబంధన తీసుకొచ్చారు. ఏడాది పాటు ఈ నిబంధన అమల్లో ఉంటుందని అప్పట్లో ప్రకటించారు. అయితే తాజాగా ఆ నిబంధనను మరో ఏడాది పాటు పొడిగించారు. 2025లో ఈ నిబంధన అమల్లోకి వచ్చిన తర్వాత అవుట్ సోర్సింగ్ ఇస్తున్న కంపెనీల హెచ్-1బీ రిజిస్ట్రేషన్లు 92 శాతం తగ్గాయని అమెరికా ప్రభుత్వం పేర్కొంది,హెచ్-1బీ కార్యక్రమంలో కొన్ని సంస్థలు అక్రమాలకు పాల్పడుతున్నాయని ట్రంప్ వర్గం ఎప్పట్నుంచో ఆరోపిస్తోంది. అమెరికన్లకు ఉద్యోగాలు ఇవ్వకుండా తక్కువ వేతనాలతో విదేశీ ఉద్యోగులను నియమించుకుంటూ చాలా సంస్థలు ఈ వీసా కార్యక్రమాన్ని దుర్వినియోగం చేస్తున్నాయని ఆరోపణలు చేస్తోంది. దీంతోనే ఈ నిబంధనను ట్రంప్ ప్రభుత్వం కఠినంగా అమలు చేస్తోంది. హెచ్-1బీ వీసాలపై భారతీయ సాంకేతిక నిపుణులు పెద్ద సంఖ్యలో ఆధారపడ్డారు (ఎ-1దీ జఅయి ×అఎఖు). ముఖ్యంగా ఐటీ, సాఫ్ట్‌వేర్, ఇంజినీరింగ్ తదితర రంగాల్లో అమెరికాలో ఉద్యోగాల కోసం ఈ వీసా కీలకంగా ఉంది. ఈ లక్ష డాలర్ల ఫీజు నిబంధన భారతీయులపై తీవ్ర ప్రభావం చూపనుంది. కాగా, అమెరికాలో ఇప్పటికే ఉన్న హెచ్-1బీ ఉద్యోగుల రెన్యువల్స్‌కు ఈ లక్ష డాలర్ల చెల్లింపు వర్తించదు.

# రేవంత్-కేటీఆర్ మైత్రి ఏంటో ప్రజలకు తెలుసు: బండి సంజయ్

**హైదరాబాద్,**

సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య మైత్రి ఏంటో ప్రజలకు తెలుసన్నారు. సర్వే నంబర్లతో సహా చెప్పి కేటీఆర్ బాధపడకుండా ఉండేలా డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. కొత్తగా పొలిటికల్ డ్రామాలు చేస్తూ ఎంపీలు, ఎమ్మెల్సీలను పంపి తమాషాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. వాళ్లు వెళ్లేది ఎందుకు హద్దులు కొలవడానికా అని ప్రశ్నించారు. ఏఐసీసీకి ముడుపులు ముట్టక సమస్య సైడ్ ట్రాక్ అవుతోందని అన్నారు. ముందు కేసీఆర్ కుటుంబంపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.కేటీఆర్ సుద్దపూస మాటలు ఆపాలని కేంద్ర మంత్రి అన్నారు. పొత్తూర్ లాజిస్టిక్ పార్క్ నడుపుతోంది కేటీఆర్ అని.. కొంతమందితో కలిసి హోటళ్లు, రెస్టారెంట్లు నడుపుతున్నారని తెలిపారు. ఖానాపూర్‌లో టికెట్ మార్చడానికి కారణం ఏంటని ప్రశ్నించారు. ఒకప్పుడు ఆంధ్ర అడ్వొకేట్లు అన్న కేటీఆర్.. ఇప్పుడు వాళ్లతోనే ఎందుకు గడుపుతున్నారని నిలదీశారు. ఈరోజు రోజ్‌గార్ మేళా ద్వారా రెండు వందల మందికిపైగా ఉద్యోగ పట్టాలు ఇచ్చామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలలో నిరుపేద బిడ్డలకు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఖైరతాబాద్ ఉపఎన్నిక అనివార్యం అవుతుందన్న కేంద్ర మంత్రి బండి సంజయ్.. ఆ ఎన్నికలో బీజేపీదే విజయమని ధీమా వ్యక్తం చేశారు.

# 'నాలాపై జన్వాడ ఫాంహౌస్ నిర్మాణం'..

## కాంగ్రెస్ ఎంపీల సంచలన కామెంట్స్

**రంగారెడ్డి,**

జన్వాడ ఫాంహౌస్‌పై కాంగ్రెస్ ఎంపీలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫాంహౌస్ నిర్మాణానికి అనుమతులు లేవని, నాలాపై ఫాంహౌస్‌ను కట్టారంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈరోజు(శనివారం) కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేల బృందం జన్వాడ ఫాంహౌస్‌కు వెళ్లింది. ఈ సందర్భంగా ఫాంహౌస్ భూములను ప్రజాప్రతినిధుల బృందం పరిశీలించింది. అనంతరం కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ.. అక్రమాలను ప్రజలకు తెలియజేయాలనే జన్వాడ ఫాంహౌస్‌కు వచ్చామని తెలిపారు. ఫాంహౌస్‌ను నాలాపై కట్టారని.. దీని నిర్మాణానికి అనుమతులు లేవన్నారు. ఫాంహౌస్ ఎవరి పేరుపై ఉందో స్పష్టత లేదని మల్లు రవి అన్నారు.

**ఇన్ని ఎకరాల్లో ఫాంహౌస్ ఎలా కట్టారు: చామల**

ఫాంహౌస్ దగ్గరకు వస్తే ప్రదీప్‌రెడ్డి కేసులు పెడతామన్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ అన్నారు. అసలు ఇన్ని ఎకరాల్లో ఫాంహౌస్ ఎలా కట్టుకున్నారని ప్రశ్నించారు. జన్వాడ ఫాంహౌస్ దగ్గర డ్రోన్ ఎగరవేస్తే రేవంత్‌రెడ్డిపై కేసు పెట్టారని మండిపడ్డారు. కేటీఆర్ స్నేహితుడే ప్రదీప్‌రెడ్డి అని.. ఆయనకు ఫాంహౌస్ భూమి ఎలా వచ్చిందని నిలదీశారు. కేటీఆర్ జన్వాడ ఫాంహౌస్‌లో అద్దెకు ఉంటున్నారని ప్రదీప్ చెప్పారని తెలిపారు. పురపాలక మంత్రిగా కేటీఆర్ అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. అక్రమంగా జన్వాడలో ఫాంహౌస్ నిర్మించారని ఆరోపణలు గుప్పించారు. సత్యం రామలింగరాజు భూముల్లో ఫాంహౌస్ నిర్మించారని తెలిపారు. కేటీఆర్ సతీమణి శైలిమ పేరుతో ఇక్కడ భూమి ఉందన్నారు. కేటీఆర్ అత్త పేరుపై కూడా భూములు ఉన్నాయని చెప్పారు. ఈ భూమలన్నీ శతబిష ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీవి అని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

**ఫాంహౌస్ వద్ద ఉద్రిక్తత**

జన్వాడ ఫాంహౌస్ వద్ద కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఫాంహౌస్ భూములను పరిశీలించేందుకు వచ్చిన కాంగ్రెస్ నేతల బృందాన్ని బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకుని పక్కకు నెట్టేశారు. ఈ క్రమంలో హైటెన్షన్ నెలకొంది.

# ఎర్రవల్లిలో మూడో రోజు ముమ్మరంగా కొనసాగుతున్న భూముల రీ-సర్వే

**సిద్దిపేట జిల్లా**

గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి పరిధిలో సర్వే నంబర్ 325 భూముల రీ-సర్వే మూడో రోజు ముమ్మరంగా కొనసాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ, సర్వే అధికారులు మూడు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పాండవుల చెరువు, గుట్ట ప్రాంతాలు, కాలువల హద్దులను క్షేత్రస్థాయిలో శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా గుర్తిస్తున్నారు. మరోవైపు శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన 113 ఎకరాల భూమి విలీనంపై గ్రామస్థులు స్పందిస్తూ పాత రికార్డుల ప్రకారం న్యాయం చేయాలని కోరుతున్నారు. సర్వే నివేదిక ఆధారంగా రైతులకు త్వరలో నోటీసులు జారీ కానున్నాయి.

# కేసీఆర్ కుటుంబ సభ్యుల భూముల విచారణపై కట్టుబడి ఉన్నాం: మహేశ్ గౌడ్

**ఢిల్లీ,**

మాజీ సీఎం కేసీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ (మీఫ్త్రవంప్త్ర ఖబఝితీ +శీబఙ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యుల భూముల విచారణపై కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఢిల్లీలో ఏబీఎన్‌తో మహేశ్ కుమార్ గౌడ్ ఈరోజు (శనివారం) మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌కు సెండాఫ్ చెప్పడానికి ఢిల్లీకి తాము వచ్చామని తెలిపారు. కేసీఆర్ కుటుంబ భూముల వ్యవహారంపై అధికారుల విచారణ కొనసాగుతోందని చెప్పారు.

**ఆ భూములు కేసీఆర్ కుటంబానికి ఎలా వచ్చాయి..**

ఇన్ని వందల ఎకరాల భూములు కేసీఆర్ కుటంబానికి ఎలా వచ్చాయని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ఆ భూములు వారివి అయితే పేపర్లు చూపించాలని సవాల్ చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు, దళితులకు సొంతింటి కల నెరవేర్చడమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. 22ఏ పాపం కాంగ్రెస్ పార్టీది కాదని తెలిపారు. 22ఏ పై కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాల నేతలు విష ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం విచారణపై సీబీఐకి లేఖ రాశామని, విచారణ ఎందుకు చేయడం లేదో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు చెప్పాలని సవాల్ చేశారు. ఈ నెలాఖరులోగా పెండింగ్ డీసీసీలు, కార్పొరేషన్, పదవులు పూర్తిచేస్తామని స్పష్టం చేశారు.

**మహాగణపతికి మహేశ్ గౌడ్ ప్రత్యేక పూజలు..**

ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మహాగణపతి పూజ కార్యక్రమంలో మహేశ్ గౌడ్ పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో ఘనంగా వినాయక పూజ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలవాలని, పాడిపంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన దిశగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉండాలని భగవంతుడిని ప్రార్థించానని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

**హైకోర్టు తీర్పు బీఆర్ఎస్‌కి కనువిప్పు..**

కేసీఆర్ చేసిన దారుణాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 'హైకోర్టు తీర్పు బీఆర్ఎస్‌కి కనువిప్పు. దానం నాగేందర్ తీర్పు మాకు చెంపపెట్టు అంటున్నారని, కానీ బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఇది చెంపపెట్టు. తలసాని శ్రీనివాస్ యాదవ్, సబిత ఇంద్రారెడ్డిని గులాబీ పార్టీలో చేర్చుకొని మంత్రి పదవులు ఇచ్చారు.హై కోర్టు తీర్పు ఇచ్చింది.. అదే మా వాళు బీఆర్ఎస్‌లో చేరినప్పుడు జడ్జిమెంట్ ఉండి ఉంటే వేరే విధంగా ఉండేది. తప్పుడు సంస్కృతిని తీసుకొచ్చింది బీఆర్ఎస్. మా ప్రభుత్వాన్ని కూలగొడతామని చెప్పారు. హైకోర్టు తీర్పు బీఆర్ఎస్‌కు చెంపపెట్టు. తలసాని, సబిత ఇంద్రారెడ్డి మంత్రులను చేశారు. ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు బీజేపీకి లేదు. వివిధ రాష్ట్రాల్లో బీజేపీ వేరే పార్టీల నేతలను చేర్చుకున్నారు. మా గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీకి లేదు. ప్రజాస్వామ్యాన్ని మోదీ, అమిత్ షా సర్వనాశనం చేశారు. మోదీ, అమిత్ షా దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించారు. ఈ పరిస్థితుల ప్రభావంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాకు మద్దతు ఇచ్చారు. 2014లో జరిగిన పార్టీ ఫిరాయింపు, 2023లో జరిగిన ఫిర్యాంపులకు వ్యత్యాసం ఉంది. ఉప ఎన్నిక ఎప్పుడు వచ్చిన సిద్ధంగా ఉన్నాం.

# హాఫీజ్‌పేట్ ఘటన.. హోంగార్డ్ ఆనంద్‌పై వేటు

**హైదరాబాద్,**

నగరంలోని హాఫీజ్‌పేట్ రైల్వేస్టేషన్ వద్ద మహిళపై దాడి చేసిన ఘటనలో హోంగార్డ్‌పై వేటు పడింది. హోంగార్డ్ ఆనంద్‌ను సర్వీసు నుంచి డిస్మిస్ చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. వికారాబాద్‌కు చెందిన తెలంగాణ పోలీస్ హోంగార్డ్‌ను డిస్మిస్ చేస్తూ ఆ జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే మహిళపై దాడి ఘటనలో ఆనంద్‌పై కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు.. అతడిని అదుపులోకి తీసుకున్నారు.

**డీజీపీ సీరియస్..**

మరోవైపు ఈ ఘటనపై డీజీపీ సీవీ ఆనంద్ సీరియస్ అయ్యారు. వెంటనే హోంగార్డ్ ఆనంద్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. సిబ్బంది ఏ స్థాయి వారైనా.. ఎలాంటి పరిస్థితి ఎదురైనా ఇలాంటి ప్రవర్తనను క్షమించలేమన్నారు. ఇది శిక్షణ, ఆదేశాలకు విరుద్ధమని తెలిపారు. మహిళ పట్ల హోంగార్డ్ ప్రవర్తన ఖండించదగినదని డీజీపీ ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బీజేపీ న్యాయ పోరాటం వల్లే దానంపై అనర్హత వేటు: కిషన్ రెడ్డి

**హైదరాబాద్,**

పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి, బీఆర్ఎస్‌లో కేసీఆర్.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారని ఆరోపించారు. సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను పార్టీలోకి చేర్చుకుని మంత్రి పదవులు ఇచ్చారని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా కొనసాగుతూనే దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేశారని అన్నారు. బీజేపీ న్యాయ పోరాటం వల్లే దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడిందని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ భూదందా పార్టీలేనని కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. 'దోచుకోవాలి, దాచుకోవాలి.. పది తరాలకు సరిపోయేంత సంపాదించుకోవాలి. దోపిడీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీ పడుతున్నాయి' అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌పై అనేక అవినీతి ఆరోపణలు చేసినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. రెండు పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుని డ్రామాలు ఆడుతున్నాయని ఆరోపించారు. అనేక హామీలిచ్చి నెరవేర్చకపోగా ప్రజల దృష్టిని మళ్లించడం కోసమే ఒకరపై ఒకరు పరస్పరం దోపిడీ ఆరోపణలు చేసుకుంటున్నారని విమర్శించారు. దోపిడీ చేసిన వారిని ఫాంహౌస్‌లకే పరిమితం చేశారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఎలా ఇచ్చారో రాహుల్ గాంధీ చెప్పాలని డిమాండ్ చేశారు. దుర్మార్గపు రాజకీయ అవినీతిపరులను తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఏ ఎన్నికలకైనా బీజేపీ సిద్ధంగా ఉంటుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# "వరి సాగులో ఆధునిక పద్ధతులు --- కొండ్రోనిపల్లిలో పొలంబడి"




(అక్షర కలం, నారాయణపేట సెప్టెంబర్,19)

నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం కొండ్రోనిపల్లిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. టి ఆర్ వి కే సమన్వయకర్త డా. ఈటెల సత్యనారాయణ వరి పంటలో సమగ్ర యాజమాన్యం, తెగుళ్ల నివారణ, నీటి వినియోగంపై రైతులకు వివరించారు. ఈ సందర్భంగా డా. ఈటెల సత్యనారాయణ మాట్లాడుతూ, నారుమడి దశ నుంచి కోత వరకు తెగుళ్లు, పురుగుల నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పంట దశకు అనుగుణంగా ఎరువుల వినియోగం, సమతుల్య పోషక యాజమాన్యం పాటించడం ద్వారా దిగుబడి పెంచి, సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చని తెలిపారు. వరిలో నీటి యాజమాన్యం, అవసరానికి తగ్గట్టు నీటిని అందించడం, పొలంలో నిల్వ నీరు ఉండకుండా చూడటం వంటి అంశాలను వివరించారు. నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సేంద్రియ పదార్థాల వినియోగం, సమతుల్య ఎరువుల వాడకం, పంట అవశేషాల నిర్వహణపై రైతులకు సూచనలు చేశారు. నేల పరీక్షల ప్రాముఖ్యతను వివరిస్తూ, నేలలోని పోషకాల స్థాయిని తెలుసుకున్న తర్వాతే ఎరువులను సిఫారసు మేరకు వినియోగించాలని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ మాట్లాడుతూ, రైతులు వరితో పాటు ప్రత్యామ్నాయ పంటలను సాగులోకి తీసుకురావడం ద్వారా ఆదాయ వనరులను విస్తరించుకోవచ్చని, పంటల వైవిధ్యీకరణపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఓ నవీన్ కుమార్, ఏఈఓ రాజు, పంచాయతీ కార్యదర్శి సౌందర్య, వార్డు సభ్యుడు రఘుతో పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



రాయికల్ సెప్టెంబర్ 19(అక్షర కలం)

: నిరుద్యోగ యువత ఉచిత వృత్తి శిక్షణను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ రాష్ట్ర ప్రతినిధి సాయి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, టైలరింగ్ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నైపుణ్య శిక్షణతో స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జీఎంఆర్ ప్రిన్సిపల్ మహేష్, జీయర్ ట్రస్ట్ ఇన్‌చార్జి ఏఎం. రాజురెడ్డి, ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి, సిబ్బంది ప్రమోద్, నాగేందర్, చిరంజీవి, కృష్ణవేణి, వనిత పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదలపై తల్లులకు అవగాహన



రాయికల్ సెప్టెంబర్ 19(అక్షర కలం):

రాయికల్ మండలం ఇటిక్యాల్ సెక్టార్ పరిధిలోని అల్యా నాయక్ తండా గ్రామ అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లావుడియా జ్యోతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారుల ఆరోగ్య పరిస్థితిపై తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ టీచర్ ఆధ్వర్యంలో చిన్నారుల బరువు, ఎత్తు, జబ్బ చుట్టుకొలతలను పరిశీలించి, వారి వయస్సుకు అనుగుణంగా ఎదుగుదల సాధారణ స్థాయిలో ఉందా, తక్కువ బరువు లేదా పోషకాహార లోపం వంటి సమస్యలు ఉన్నాయా అనే అంశాలను తల్లులకు వివరించారు. పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని, తల్లి ఆరోగ్యంతో పాటు శిశువు ఎదుగుదలకు సమతుల ఆహారం ఎంతో అవసరమని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గణేష్, గ్రామ కార్యదర్శి సంతోష్ కుమార్, వార్డు సభ్యుడు మూడు చందు, బాణావత్ వసంత, అంగన్వాడీ టీచర్ విజయ, ఆశా వర్కర్ విజయతో పాటు చిన్నారుల తల్లులు, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి..చదువుపై దృష్టి పెట్టాలి

బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్

అక్షర కలం, అందోలు ప్రతినిధి:

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, చదువు, నైపుణ్యాలు, క్రీడలపై దృష్టి పెట్టాలని, మంచి లక్ష్యాలతో ముందుకు సాగుతూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్, బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ అన్నారు.

పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "నశా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సంకల్ప్ సమారోహ్ - యువ ప్రతిజ్ఞ, సంతకాల కార్యక్రమం నిర్వహించారు.




ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాద్రి పృథ్వీరాజ్ హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి నశా(మత్తు) రహిత సమాజ నిర్మాణానికి ప్రతిజ్ఞ చేసి, సంతకాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ నశా రహిత యువతే మన సమాజానికి బలం అని అన్నారు. యువత తమ భవిష్యత్తును సన్మార్గంలో తీర్చిదిద్దుకుని, సమాజ అభివృద్ధిలో బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, పోలీసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొండారెడ్డిపల్లి చెరువు వద్ద గణేష్ నిమజ్జన భద్రతా ఏర్పాట్ల పరిశీలన

## -భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలి.

## కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్.

(అక్షర కలం, నారాయణపేట సెప్టెంబర్,19)



నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొండారెడ్డిపల్లి చెరువు వద్ద గణేష్ నిమజ్జనం సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రియాంక, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గణేష్ నిమజ్జనానికి పెద్ద సంఖ్యలో భక్తులు, విగ్రహాల నిర్వాహకులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని కలెక్టర్, ఎస్పీ అధికారులను ఆదేశించారు. కొండారెడ్డిపల్లి చెరువులో ప్రస్తుతం నీటిమట్టం తక్కువగా ఉన్నందున నిమజ్జనం సమయంలో భక్తులు ప్రమాదవశాత్తు చెరువులోకి వెళ్లకుండా చెరువు అంచు వరకు అవసరమైన బారికేడింగ్, రక్షణ ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేలా గజ ఈతగాళ్లు, క్రేన్లు, బోట్లు/పుట్టీలు, ఇతర రక్షణ పరికరాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. చెరువులోకి ఎవరూ వెళ్లకుండా పోలీసు సిబ్బందితో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, ప్రమాదకర ప్రాంతాలను ముందుగానే గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. రాత్రి వేళల్లో కూడా నిమజ్జనం జరిగే అవకాశం ఉన్నందున చెరువు పరిసరాల్లో తగినంత విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిమజ్జనానికి వచ్చే వాహనాలు, భక్తుల రద్దీతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తుగా పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతంలో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను క్రమబద్ధీకరించి, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలు, ఇతర అత్యవసర సేవల వాహనాలు సులభంగా చేరుకునేలా మార్గాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొండారెడ్డిపల్లి చెరువులో నీటిమట్టం తక్కువగా ఉన్నందున 15 అడుగులకు పైగా ఎత్తు కలిగిన గణేష్ విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేయకుండా కృష్ణా నది లేదా అధికారులు గుర్తించిన ప్రత్యామ్నాయ నిమజ్జన ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు. అలాంటి విగ్రహాలను తరలించే సమయంలో నిర్వాహకులకు ఇబ్బందులు కలగకుండా రూట్, ట్రాఫిక్, పోలీసు బందోబస్తు, రవాణా తదితర ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతంలో భక్తులకు తాగునీరు, పారిశుద్ధ్య, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం పనిచేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, వైద్య, అగ్నిమాపక, నీటిపారుదల తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ముందస్తు ప్రణాళికతో పనిచేసి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా పూర్తి చేయాలని తెలిపారు.

ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు నిమజ్జన ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను కలెక్టర్, ఎస్పీకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేశ్, డీఎస్పీలు మహేష్, నల్లపు లింగయ్య, సీఐ శివశంకర్, మున్సిపల్ కమిషనర్ శంకర్, ఎస్ ఐ వెంకటేశ్వర్లు, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాజీ మార్గం ద్వారా లోక్ అదాలత్ కేసుల పరిష్కారం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు

(అక్షర కలం, నారాయణపేట, సెప్టెంబర్,19)



రాజీమార్గం ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు లోక్ అదాలత్ ఎంతో సమర్థవంతమైన వేదిక అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు అన్నారు. నారాయణపేట జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కోఆర్డినేషన్ మరియు పోలీస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 12న నిర్వహించనున్న నాలుగోవ జాతీయ లోక్ అదాలత్ను విజయవంతం చేసేందుకు అన్ని విభాగాల జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కక్షిదారులు లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. సెప్టెంబర్ 12న నిర్వహించిన జాతీయ లోక్ఆదాలత్లో రాజీమార్గం ద్వారా మొత్తం 5,552 కేసులను పరిష్కరించి, నారాయణపేట జిల్లా రాష్ట్రవ్యాప్తంగా 23వ ర్యాంకు సాధించిందని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన న్యాయమూర్తులు, పోలీసు అధికారులు మరియు సంబంధిత సిబ్బందిని అభినందించారు. డిసెంబర్ 12న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ కేసులు, నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ (ఎన్ఐ) యాక్ట్ కేసులు, ఎగ్జిక్యూషన్ పిటిషన్స్ (ఈపీ) కేసులు, సైబర్ నేరాల కేసులు, నాన్-బెయిలబుల్ వారెంట్ ఖైదీలకు సంబంధించిన కేసుల పరిష్కారానికి (ఎన్బీడబ్ల్యూ) కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల పరిష్కార ప్రక్రియను యధావిధిగా కొనసాగించాలని తెలిపారు మరియు వుమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్, సఖికేంద్రాల సిబ్బందితో మాట్లాడుతూ పోక్సో కేసుల్లో తప్పనిసరి నివేదికలు, బాధితుల గుర్తింపు రక్షణ, ఫాస్ట్ ట్రయల్స్ తదితర అంశాలను అడిగి తెలుసు కున్నారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ ప్రియాంక, సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ డాక్టర్ జి. వినీత్ కుమార్, డీఎల్ఎస్ఏ కార్యదర్శి కం సీనియర్ సివిల్ న్యాయమూర్తి వింధ్యానాయక్, డీస్పీ లింగయ్య, రెవిన్యూ డివిషనల్ ఆఫీసర్ రమేష్ , డిస్ట్రిక్ట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఎం ఏ. రషీద్, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కరిష్మా, వన్ స్టాప్ సఖి సెంటర్ కోఆర్డినేటర్ క్రాంతి రేఖ, వుమన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అనిత, మరియు పోలీస్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాయికల్ పట్టణ ప్రజలకు లో-వోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

...రూ.30 లక్షలతో నాలుగు డీటీఆర్‌ల ఏర్పాటు

... ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



రాయికల్ సెప్టెంబర్ 19(అక్షర కలం):రాయికల్ పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న లో-వోల్టేజీ సమస్య పరిష్కారానికి రూ.30 లక్షల వ్యయంతో నాలుగు డీటీఆర్‌లు (డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు) ఏర్పాటు చేయడం జరిగిందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా అర్హత కలిగిన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. రాయికల్ మండలంలో గృహజ్యోతి పథకం అమలుకు సుమారు రూ.11.70 కోట్ల వరకు నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు విద్యుత్ కనెక్షన్ కోసం అవసరమైన డీడీ చెల్లించిన వారికి విద్యుత్ లైన్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

విద్యుత్ డిమాండ్ పెరిగినా సరఫరాకు చర్యలు...

ఈ వర్షాకాలంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగిందని, రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పీక్ స్థాయికి చేరినప్పటికీ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులకు అవసరమైన విద్యుత్ అందించేందుకు 14 రూపాయలకు యూనిట్ చొప్పున ప్రభుత్వం విద్యుత్‌ను కొనుగోలు చేస్తోందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఉచిత విద్యుత్‌తో పాటు రుణమాఫీ, రైతుభరోసా తదితర కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.

మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలకు ఆర్థికంగా ఎంతో ప్రయోజనం కలుగుతోందన్నారు. 2026 సెప్టెంబర్‌లో రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం, మహిళల ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రూ.12,385 కోట్ల మేర ప్రయాణ ఖర్చు ఆదా అయిందని తెలిపింది అన్నారు. రాయికల్ పట్టణ, మండల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. మైతాపూర్--రామాజీపేట బ్రిడ్జి పనులు పూర్తి చేశామని, మిగిలిన అప్రోచ్ రోడ్డు పనులను కూడా పూర్తి చేస్తామని చెప్పారు. గతంలో సీనియర్ నాయకులు రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో పూర్తి కాలేని బ్రిడ్జి పనులను పూర్తి చేస్తామని అన్నారు .బోర్నపల్లి బ్రిడ్జికి నిధులు తానే కేటాయించానని చెప్పుకునే సీనియర్ నాయకులు బోర్నపల్లి--రేచపల్లి--తాట్లవాయి ప్రాంతాలకు సంబంధించిన ఫారెస్ట్ క్లియరెన్స్ ఎందుకు ఇప్పించలేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. గతంలో మంజూరైన అభివృద్ధి పనులను పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు ఇప్పించేలా చర్యలు తీసుకుంటున్నామని, దీంతో కొత్త అభివృద్ధి పనులను కూడా ప్రారంభించేందుకు అవకాశం ఏర్పడుతోందన్నారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా రాయికల్ పట్టణ, మండల అభివృద్ధి మాత్రం ఆగదని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తూ రాయికల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా ముందుకు సాగుతామని తెలిపారు. రాజకీయాలు ఎన్నికల వరకే అని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు సర్పంచులు రాయికల్ పట్టణ మండల నాయకులు విద్యుత్ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ లోక్‌అదాలత్‌లో గద్వాలకు నాలుగో స్థానం

గద్వాల్ టౌన్ అక్షరకలం:

జాతీయ లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారంలో జోగుళాంబ గద్వాల జిల్లా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నాలుగో స్థానం సాధించింది. ఈ సందర్భంగా లోక్‌అదాలత్ విజయవంతానికి కృషి చేసిన అధికారులు, సిబ్బందిని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కే. కళ్యాణ్ చక్రవర్తి అభినందించారు. జోగుళాంబ గద్వాల జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టులో శనివారం ఆయన ఆధ్వర్యంలో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. న్యాయపరమైన అంశాలు, వివిధ శాఖల మధ్య సమన్వయం, పెండింగ్ కేసుల పరిష్కారం, ప్రజలకు సత్వర న్యాయం అందించే విధానాలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. సెప్టెంబర్ 12న నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో జిల్లా నాలుగో స్థానం సాధించడంలో సమన్వయంతో పనిచేసిన అధికారుల కృషిని జడ్జి కళ్యాణ్ చక్రవర్తి ప్రశంసించారు. కేసుల పరిష్కారంలో కీలకంగా పనిచేసిన కోర్టు డ్యూటీ అధికారులకు ప్రత్యేకంగా ప్రశంసా పత్రాలను అందజేశారు.



ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఐపీఎస్ కూడా లోక్‌అదాలత్ లక్ష్యాలను సాధించేందుకు అంకితభావంతో విధులు నిర్వర్తించిన అధికారుల సేవలను అభినందించారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ కే. శంకర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుమోహన్, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య, గద్వాల, అలంపూర్, శాంతినగర్ సర్కిల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

అక్షరకలం దేవరకొండ:

రానున్న వినాయక నిమజ్జనోత్సవాలను పురస్కరించుకుని దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, ఎస్సై నరసింహులు శనివారం అజ్మాపురం, గణపురం ప్రాంతాల్లోని నిమజ్జన ఘాట్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఘాట్ల వద్ద భద్రతా ఏర్పాట్లు, లైటింగ్, రోడ్ల మరమ్మతులు తదితర



అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. నిమజ్జనానికి సంబంధించి అన్ని ఏర్పాట్లను నిర్ణీత సమయంలోగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# తెలుగు రాష్ట్రాలకు ఎల్‌నినో ముప్పు

**ఎల్‌నినో ప్రభావం వల్ల తెలుగు రాష్ట్రాల్లో దుర్భిక్ష పరిస్థితులు తీవ్ర రూపం దాల్చాయి. వర్షపాత లోటు ఏర్పడి రైతుల సేద్యం ముందుకు సాగని పరిస్థితులు ఏర్పడ్డాయి. తెలంగాణలో సెప్టెంబర్ 2026 నాటికి 18 జిల్లాల్లో తీవ్ర వర్షపాత లోటుతో పాటు కరువు పరిస్థితులు కొనసాగుతున్నాయి. జోగులాంబ గద్వాల్ జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధిక దారుణమైన కరువు పరిస్థితిలో ఉంది. సాధారణ వర్షపాతం కంటే చాలా తక్కువ నమోదైంది. వనపర్తి జిల్లాలో 41% వర్షపాత లోటు నమోదైంది. నారాయణపేట్, ఖమ్మం జిల్లాల్లో 37% లోటు వర్షపాతం నమోదైంది. నాగర్‌కర్నూల్ జిల్లాలో 38% వర్షపాతం లోటు ఏర్పడింది. సూర్యాపేట, నల్గొండ, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో 31% నుండి 34% లోటుతో కరువు ఛాయలు కమ్ముకున్నాయి. వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటాయి. ఈ మధ్య ఒకేసారి భారీ వర్షాలు కురిసినా, ఆ నీరు వృథా అయిందే గాని భూగర్భ జలాల పెరుగుదలకు ఉపయోగపడలేదు.తెలంగాణలో నేటి కరువు పరిస్థితులకు, పంటల నష్టాలకు గత, నేటి పాలక ప్రభుత్వాలే కారణం. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడంలో, చెరువుల, కుంటల మరమ్మత్తులు చేయడంలో భూగర్భ జలాలను కాపాడటంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. దాని ఫలితమే నేటి కరువు పరిస్థితులు. నేటికి తెలంగాణ రాష్ట్రంలో బోర్లుద్వారానే అత్యధిక సాగు భూమి ఉంది. దీనిద్వారా సాగు అయ్యే భూమి 55 లక్షల నుండి 60 లక్షల ఎకరాల దాకా ఉంది.**

ఈ వర్షాకాలంలోను 45 లక్షల ఎకరాల్లో రైతులు పైర్లు వేశారు. అందుకు కారణం దుర్భిక్ష మే. గత ఏడాదితో పోలిస్తే, ఈ సంవత్సరం 1.7 మీటర్ల వరకు భూగర్భ జలాలు పడిపోయాయిఫలితంగా బోర్ల కింద వేసిన పైర్లు ఎండిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. బోర్ల సాగు తో పాటు చెరువుల, కుంటలద్వారా కూడా ఎక్కువ సేద్యం జరుగుతున్నది. తెలంగాణ సంస్కృతికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు చెరువులే ప్రధాన జీవనాడిగా ఉంది. తెలంగాణ వ్యాప్తంగా ఇరిగేషన్‌శాఖ అధికారుల గణాంకాల ప్రకారం 46,531 చెరువులు, కుంటలు ఉన్నాయి. వీటికి 26లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సామర్థ్యం ఉంది. వీటిల్లో చేరిన మట్టి తీయక పోవడం, కాలువలకు మరమ్మతులు చేయకపోవడం వల్ల నీటి నిల్వ సామర్థం తగ్గి ప్రస్తుతం సుమారు 10 లక్షల ఎకరాల సాగు మాత్రమే జరుగుతున్నది. ఈ ఖరీఫ్ సీజన్ లో ఏర్పడిన ఎల్‌నినో ప్రభావంవల్ల చెరువుల ద్వారా సాగు భూమి గణనీయంగా తగ్గింది.గత, నేటి పాలకులు సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ఉద్దేశపూర్వక వైఫల్యం ఫలితంగా ప్రారంభమైన అనేక ప్రాజెక్టులు పూర్తిగాక పెండింగ్‌లో ఉన్నాయి. కృష్ణా బేసిన్ పరిధిలోని పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, ఇది మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో సుమారు 12లక్షల ఎకరాలకుపైగా సాగు నీరు అందించే లక్ష్యంతో ప్రారంభించారు. ఇది ఇంకా పూర్తి కాలేదు. మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం: నారాయణపేట, కొడంగల్, రాజీవ్ బీమా, కోయిల్‌సాగర్ , జవహర్ నెట్టంపాడు, తుమ్మిని లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు సంబంధించి భూసేకరణ సమస్యలను పరిష్కరించి ఈ పథకాన్ని పూర్తి చేయాల్సి ఉంది.గోదావరి బేసిన్ పరిధిలో (ఉమ్మడి వరంగల్, ఖమ్మం, అదిలాబాద్ జిల్లాలు) దేవాదుల ఎత్తిపోతల పథకం: దీని ద్వారా ఉత్తర, తూర్పు తెలంగాణ లోని సుమారు 5.57 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యం తో చేపట్టిన ఈ పథకం 87% పూర్తి కాగా ఇంకా ఇంకా కాల్వల లైనింగ్ పనులు మరియు భూ సేకరణ పనులు మిగిలి ఉన్నాయి. సీతారామ ఎత్తిపోతల పథకం: ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధి లోని ఆయకట్టుకు నీరు అందించేందుకు ఈ ప్రాజెక్టును పూర్తి చేయాల్సి ఉంది. బిఆర్ అంబేద్కర్ ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టు: ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లోని కరువు ప్రాంతాలకు గోదావరి జలాలను మళ్లించేందుకు తుమ్మిడిహట్టి వద ఈ ప్రాజెక్టును ప్రారంభించారు.ఇది ఇంకా పూర్తి కాకుండా పెండింగ్‌లో ఉంది. నల్గొండ జిల్లా పరిధిలో 17 ఎత్తిపోతల పథకాలు పూర్తి చేసి జిల్లాలోని చివరి భూములకు నీరు అందించాల్సి ఉంది. నాగార్జున సాగర్ కాలువల లైనింగ్ పనులు పూర్తి చేసి నీటి వృథాను నివారించాల్సి ఉంది. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయడానికి రూ. 39వేల నుండి 45వేల కోట్ల ఖర్చు అవుతుంది. ఇవి కాక పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం లాంటి భారీ ప్రాజెక్టులకు, ప్రధాన కాల్వలకు, రిజర్వాయర్ పనులు పూర్తి చేయడానికి అదనంగా రూ. 14,698 కోట్లు అవసరం అవుతాయి. ఈ ఖర్చును పాలకులకు చేయాలనే స్పృహ ఉంటే తెలంగాణలో సాగునీటి సమస్యలు చాలా వరకు పరిష్కారం అవుతాయి. పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం, పాత అప్పులకు వడ్డీల చెల్లింపుల కోసం నీటి పారుదల శాఖ రూ. 45వేల కోట్ల ప్రతిపాదన పంపగా, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం బడ్జెట్ రూ. 22,615 కోట్లు మాత్రమే కేటాయించింది. అంటే ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఖర్చు చేసేది చాలా తక్కువగా ఉంది, ప్రాజెక్టులు పూర్తి గాని పరిస్థితులే ఉంటాయి. రాష్ట్రంలో ఏర్పడిన దుర్భిక్షం, కరువు పరిస్థితులు ఎదుర్కోవడంలోనూ, రైతాంగానికి, గ్రామీణ పేదలకు సహాయం అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంపై విమర్శల పరంపర కొనసాగుతున్న నేపథ్యంలో, కరువు పరిస్థితులను అధ్యయనం చేయడానికి నియమించిన నిపుణుల కమిటీని నియమించింది. ఆ నిపుణుల కమిటీ సహాయం అందించడానికి రూ. 802.92 కోట్ల ప్రత్యేక అత్యవసర ఫ్యాకేజీ కోసం ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. దీనిపై ప్రభుత్వ ఎటువంటి ప్రకటన చేయలేదు. రాష్ట్రంలో సాగు కావాల్సిన విస్తీర్ణంతో చూస్తే లక్షలాది ఎకరాల్లో రైతులు సాగు చేయలేక పోయారు. ముఖ్యంగా వరి, పత్తి నారుమళ్లు నీరు లేక తీవ్రంగా దెబ్బతిన్నాయి.



# చిన్న ఘనాపూర్ పాఠశాలలో ఘనంగా న్యూట్రిషన్ డే.....

**- పిల్లల ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో కీలకం....**

**- తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి....**

**- చిన్న ఘనపూర్ ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం సత్యనారాయణ....**

**కొల్చారం, సెప్టెంబర్ 19(అక్షర కలం)**

మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనాపూర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం న్యూట్రిషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. పిల్లలకు పౌష్టికాహారం ప్రాధాన్యతను తెలియజేస్తూ వివిధ రకాల పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల కోసం ఇంటివద్ద తయారు చేసిన వివిధ రకాల పౌష్టికాహార పదార్థాలను పాఠశాలకు తీసుకువచ్చారు. పిల్లలకు రుచితో పాటు ఆరోగ్యాన్ని అందించే ఆహార పదార్థాలను ఎంపిక చేసి, ఉత్తమంగా తయారు చేసిన వారికి బహుమతులు అందజేశారు.

**- పౌష్టికాహారంతోనే ఆరోగ్యకరమైన ఎదుగుదల....**

పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్యమైన విద్యార్థులకు ఎదుగుదల వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని అన్నారు. పిల్లలకు ప్రతిరోజూ సమతుల్యమైన ఆహారం అందించేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లలకు అవసరమైన ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు, ఫైబర్ తదితర పోషకాలు లభించే ఆహారాన్ని అందించాలని తెలిపారు. పప్పులు, గుడ్లు, పాలు, పెరుగు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు వంటి పోషక విలువలు ఉన్న ఆహారాలను పిల్లల రోజువారీ ఆహారంలో భాగం





చేయాలని సూచించారు. పౌష్టికాహారం పిల్లల శారీరక ఎదుగుదలకే కాకుండా మెదడు అభివృద్ధి, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, రోగనిరోధక శక్తికి కూడా దోహదపడుతుందని తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే పాఠశాలలో చదువుపై దృష్టి పెట్టి మంచి ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు.

**- పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు శ్రద్ధ పెట్టాలి సర్పంచ్....**

గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యమే గ్రామ భవిష్యత్తుకు పునాది అని అన్నారు. చిన్న వయసులోనే పిల్లలకు సరైన ఆహారపు అలవాట్లు నేర్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని తెలిపారు. పిల్లలకు కేవలం కడుపు నిండే ఆహారం కాకుండా శరీరానికి అవసరమైన అన్ని పోషకాలు అందేలా ఆహారాన్ని అందించాలని సూచించారు. ఇంట్లో సులభంగా లభించే పప్పులు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, గుడ్లు, పాలు వంటి ఆహార పదార్థాలతోనే మంచి పౌష్టికాహారం తయారు చేయవచ్చని అన్నారు. ప్రస్తుత కాలంలో పిల్లలు జంక్ ఫుడ్, ప్యాకెట్ ఫుడ్స్, అధిక చక్కెర కలిగిన పానీయాల వైపు ఆకర్షితులవుతున్నారని, వాటిని తగ్గించి ఇంట్లో తయారు చేసిన ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని సూచించారు. పాఠశాలలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులతో పాటు తల్లిదండ్రుల్లో కూడా ఆరోగ్యంపై అవగాహన పెరుగుతుందని తెలిపారు.

పిల్లలు ఆరోగ్యంగా, చురుగ్గా పెరిగి భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలంటే బాల్యం నుంచే పోషకాహారంపై శ్రద్ధ అవసరమని సర్పంచ్ పేర్కొన్నారు. పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలకు గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.

**- పౌష్టికాహారం.. చదువులోనూ చురుకుదనం....**

పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పిల్లల్లో శారీరక బలం పెరగడంతో పాటు పాఠశాల కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయులు తెలిపారు. సరైన పోషకాలు అందడం వల్ల పిల్లల ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, అభ్యాస సామర్థ్యానికి కూడా మేలు జరుగుతుందని వివరించారు.

పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించడం ఒక్క పాఠశాల బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు కూడా భాగస్వాములు కావాలని సూచించారు. ఇంటి నుంచి పాఠశాల వరకు పిల్లల ఆరోగ్యంపై నిరంతరం శ్రద్ధ వహిస్తే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, గ్రామ ప్రజా ప్రతినిధులు, సీనియర్ జర్నలిస్ట్ ముత్తయ్య (ప్రవీణ్), విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సరిత, ప్రియాంక, దివ్య, జ్యోతి, శ్రావణి, అంగన్‌వాడీ సిబ్బంది భాగ్యమ్మ, పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన పొందారు.

## విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం ఒక నిండు ప్రాణాన్ని ప్రమాదంలోకి నెట్టింది. జేఎల్‌ఎం శ్రీనివాస్ కు కరెంటు షాక్

**పై అధికారుల నిర్లక్ష్యమే కారణమని గ్రామస్తుల ఆరోపణ**

**అక్షర కలంసిద్దిపేటసెప్టెంబర్19:**

సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం ఒక నిండు ప్రాణాన్ని ప్రమాదంలోకి నెట్టింది. విధి నిర్వహణలో ఉన్న కింది స్థాయి ఉద్యోగి జేఎల్‌ఎం శ్రీనివాస్ కరెంటు షాక్ కు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు.

అసలేం జరిగింది?

పాలమాకుల గ్రామానికి గతంలో ఒకే సబ్-స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా జరిగేది. అయితే గత కొన్ని రోజులుగా గ్రామానికి కొంత భాగం రాంపూర్ సబ్-స్టేషన్ నుండి, మరికొంత భాగం రాజగోపాల్ పేట సబ్-స్టేషన్ నుండి కరెంట్ ఇస్తున్నారు. ఒకే గ్రామానికి రెండు సబ్-స్టేషన్ల నుండి సరఫరా ఇవ్వడం వల్ల ఎప్పుడు ఏ లైన్ లో కరెంట్ ఉంటుందో తెలియక ప్రమాదం జరిగే అవకాశం ఉందని, అలాగే వ్యవసాయ మోటార్లు కాలిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గ్రామస్తులు పలుమార్లు విద్యుత్ శాఖ ఏఈ, ఏడీఈ లకు ఫిర్యాదు చేశారు. అయినా అధికారులు పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ నిర్లక్ష్యం కారణంగానే ఈ రోజు విధులు నిర్వహిస్తున్న జేఎల్‌ఎం శ్రీనివాస్ కరెంటు షాక్ కు గురయ్యాడని తెలుస్తోంది. తీవ్రంగా గాయపడిన ఆయన్ను స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.ఒకే గ్రామానికి రెండు చోట్ల నుండి కరెంట్ ఇవ్వడం ఆపి, గతంలో మాదిరిగా ఒకే సబ్-స్టేషన్ నుండి సరఫరా ఇవ్వాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు.




## బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీయడానికే కాంగ్రెస్ యాత్ర

**హరీష్ రావు కు చిత్త శుద్ది ఉంటే ఫాంహౌస్ భూమిని పేదలకు పంచాలి**

**ఎన్నికల అఫ్ డవిట్ లో లేని హరీష్ రావ్ ఆస్తులను తెలంగాణ ప్రజలకు పంచాలనీ సవాల్**

**ఏఎంసీ చైర్మన్లు మీసం మహేందర్, దేవులపల్లి యాదగిరి**

**అక్షర కలంసిద్దిపేటసెప్టెంబర్19:**



ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అధికారం అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ నేతలు, కల్వకుంట్ల కుటుంబం అవినీతి మూలంగానే రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని చిన్నకోడూరు, నంగునూరు ఏఎంసీ చైర్మన్లు మీసం మహేందర్, దేవులపల్లి యాదగిరిలు ఆరోపించారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో మాట్లాడారు. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో బీఆర్ఎస్ నాయకులు భూములను ఎలా దోచుకున్నారు స్పష్టంగా వెల్లడించారన్నారు. కేటీఆర్, హరీష్ రావ్ లు ముఖ్యమంత్రిపై మాట్లాడుతున్న చిల్లర మాటలు చూసిప్రజలుఅసహించుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి పట్ల చులకనగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజల నుంచి వస్తున్న స్పందనను జీర్ణించుకోలేక 22ఏ పై పదే పదే సీఎం రేవంత్ రెడ్డిపై బురదజల్లడం ఏమిటన్నారు. హరీష్ రావ్ మొట్టమొదట మంత్రి పదవి ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వంఅనిగుర్తుపెట్టుకోవాలన్నారు. హరీష్ రావు ఉద్యమ సమయం నుండి నేటి వరకు వ్యవహరిస్తున్న తీరు ప్రజలకు కనబడుతుందన్నారు. హరీష్ రావు తో పాటు తన అనుచరులు ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటూ అధికార దుర్వినియోగం చేవారన్నారు. నిజంగా అధికార దుర్వినియోగం చేయలేదని చిత్త శుద్ది ఉంటే రంగనపాయక సాగర్ ఫాం హౌస్ స్థలాన్ని పేదలకు పంపిణీ చేయాలని సవాల్ చేశారు.

# వెదురు ,ఆయిల్ పామ్ పంటల పై అవగాహనా సదస్సు

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షర కలం..**

కోహిర్ మండలం పైడిగుమ్మల్ గ్రామంలో రైతు రామకృష్ణ ప్రసాద్ పొలంలో వెదురు సాగుపై అవగాహన సదస్సుతో పాటు ఆయిల్‌పామ్ సాగుపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు వెదురు, ఆయిల్‌పామ్ పంటల సాగు విధానాలు, ప్రభుత్వ రాయితీలు, పంటల ద్వారా కలిగే ప్రయోజనాలపై ఉద్యాన శాఖ అధికారులు అవగాహన కల్పించారు.

జాతీయ వెదురు మిషన్‌లో భాగంగా ఈ ఏడాది పొలం గట్లపై వెదురు మొక్కలను సాగు చేసుకునే రైతులకు ఒక్కో మొక్కకు రూ.90/- చొప్పున సబ్సిడీ అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా బ్లాక్ ప్లాంటేషన్ లో భాగంగా ఎకరానికి రూ.14,400 సబ్సిడీని ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్నట్లు వివరించారు.తక్కువ నీటి వినియోగంతో మెరుగైన దిగుబడులు సాధించే విధంగా రైతులు పంటల మార్పిడిని అవలంబించాలని జిల్లా ఉద్యాన అధికారి పి. సోమేశ్వరరావు సూచించారు. రైతులు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని ఆయన సూచించారు.

**ఆయిల్‌పామ్ సాగుకు 90 శాతం రాయితీ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆయిల్‌పామ్ విస్తీర్ణ కార్యక్రమంలో భాగంగా రైతులకు 90 శాతం రాయితీతో ఆయిల్‌పామ్ మొక్కలను అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటల సాగు మరియు పంట నిర్వహణ ఖర్చుల నిమిత్తం ఎకరానికి రూ.4,200 చొప్పున ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేస్తుందని వివరించారు.ఈ సందర్భంగా రైతు రామకృష్ణ ప్రసాద్ పొలంలో ఆయిల్‌పామ్ పంటలో కోకోవాను అంతరపంటగా సాగు చేస్తున్న విధానాన్ని రైతులకు ప్రత్యక్షంగా వివరించారు. ఆయిల్‌పామ్ తోటల్లో అంతర పంటగా కోకోవా సాగు చేయడం ద్వారా భూమిని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు అదనపు ఆదాయాన్ని పొందే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారుఆయిల్‌పామ్ సాగుకు నీటి వసతి అత్యంత అవసరమని అధికారులు తెలిపారు. ప్రతి మొక్కకు తగినంత నీరు అందించే విధంగా డ్రిప్ పరికరాలను కూడా రాయితీపై అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రస్తుతం జిల్లాలో సుమారు 4994 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు జరుగుతోందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఆయిల్‌పామ్ టన్ను ధర సుమారు రూ.24 వేల వరకు ఉందని జిల్లా ఉద్యాన అధికారి సోమేశ్వరరావు తెలిపారు. రైతులు ఆయిల్‌పామ్ సాగుపై మరింత ఆసక్తి చూపాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి పి. సోమేశ్వరరావు, ఉద్యాన అధికారి కే. సునీత రోజ్ కె.వి.కె. శాస్త్రవేత్త శైలజ, హెచ్.ఓ. సతీష్, గోద్రెజ్ అగ్రోవేట్ సంస్థ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట



## భారత్ విజయం లాంఛనమే!!

శ్రీలంకతో తొలి టెస్ట్‌లో టీమిండియా విజయం ముంగిట నిలిచింది. కానీ వరణుడిపైనే భారత్ విజయవకాశాలు ఆధారపడి ఉన్నాయి. బుధవారం ఆఖరి రోజు ఆటలో వరణుడు రెండు సెషన్ల పాటు అంతరాయం కలిగించకపోతే భారత్ విజయం లాంఛనం కానుంది. 372 పరుగుల భారీ లక్ష్య ఛేదన కోసం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన శ్రీలంక నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 34 ఓవర్లలో 4 వికెట్లకు 84 పరుగులు చేసింది. క్రీజులో ధనంజయ డిసిల్వా(73 బంతుల్లో 3 ఫోర్లతో 31 నాటౌట్), సొనాల్ దినుషా(36 బంతుల్లో 4 ఫోర్లతో 25 నాటౌట్) ఉన్నారు. భారత బౌలర్లలో మానవ్ సుతార్ రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ తలో వికెట్ తీసారు. అంతకుముందు భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 48.5 ఓవర్లలో 193 పరుగులకు ఆలౌటైంది. రిషభ్ పంత్(69 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 66) హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. దేవదత్ పడిక్కల్(75 బంతుల్లో 6 ఫోర్లతో 44) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. శ్రీలంక బౌలర్లలో అసితా ఫెర్నాండో(4/31) నాలుగు వికెట్లు తీయగా.. ప్రబాత్ జయసూర్య(3/43) మూడు వికెట్లు పడగొట్టాడు. కేశర నువాంత ఒక వికెట్ తీయగా.. లాహిరు కుమార్ 2 వికెట్లు పడగొట్టాడు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 178 పరుగల భారీ ఆధిక్యం సాధించడంతో శ్రీలంక ముందు 372 పరుగుల భారీ లక్ష్యం నమోదైంది. నాలుగో రోజు ఆటలో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. యశస్వి జైస్వాల్.. మూడో బంతికే డకౌట్ కాగా.. కేఎల్ రాహుల్(35), దేవదత్ పడిక్కల్(44) వేగంగా పరుగులు చేశారు. ఈ క్రమంలో రాహుల్‌ను ప్రభాత్ జయసూర్య ఔట్ చేయగా.. పడిక్కల్(44)ను కేశర నువంత పెవిలియన్ చేర్చాడు. దాంతో భారత్ 116/4 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్ ఆరంభంలోనే ధ్రువ్ జురెల్ ఔటైనా.. రవీంద్ర జడేజాతో(9) రిషభ్ పంత్ దూకుడుగా ఆడాడు. ఈ క్రమంలో 53 బంతుల్లో రిషభ్ పంత్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. శతకం దిశగా సాగిన పంత్(66)ను లాహిరు కుమార ఔట్ చేశాడు. పంత్ వికెట్ తర్వాత భారత ఇన్నింగ్స్ పేకమేడలా కుప్పకూలింది. అయితే మూడో సెషన్ ఆటకు ముందు వర్షం అంతరాయం కలిగించింది. ఆఖరి సెషన్‌లో భారత్ నిప్పులు చెరగడంతో శ్రీలంక 47 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. కెప్టెన్ ధనంజయ డిసిల్వా(73 బంతుల్లో 3 ఫోర్లతో 31 నాటౌట్), సొనాల్ దినుషా(36 బంతుల్లో 4 ఫోర్లతో 25 నాటౌట్) మరో వికెట్ పడకుండా నాలుగో రోజు ఆటను ముగించారు.

## ధ్రువ్ జురెల్ స్టన్నింగ్ క్యాచ్‌పై దుమారం

భారత్, శ్రీలంక మధ్య జరుగుతున్న తొలి టెస్ట్‌లో అంపైర్ల నిర్ణయాలు తీవ్ర వివాదాస్పదమవుతున్నాయి. ఎల్బీడబ్ల్యూ, క్యాచ్‌ల విషయంలో అంపైర్లపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అంపైర్ల తీరు కారణంగానే తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక కీలక భాగస్వామ్యాన్ని నమోదు చేసిందని మూడో రోజు ఆట అనంతరం భారత స్పిన్నర్ మానవ్ సుతార్ అనడం తీవ్ర వివాదాస్పదమైంది. నాలుగో రోజు ఆటలో కేఎల్ రాహుల్ ఎల్బీడబ్ల్యూ విషయంలో అంపైర్ ఘోర తప్పిదం చేయడం.. డీఆర్ఎస్ ద్వారా అతను ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకోవడం కూడా చర్చనీయాంశమైంది. ఆఖరి సెషన్‌లో భారత ఫీల్డర్ ధ్రువ్ జురెల్ అందుకున్న లో-క్యాచ్‌పై కూడా దుమారం రేగుతోంది. శ్రీలంక ఓపెనర్ లాహిరు ఉడారా ఇచ్చిన లో- స్లిప్ క్యాచ్‌ను ధ్రువ్ జురెల్ అద్భుతంగా అందుకున్నాడు. అయితే క్యాచ్ అందుకునే క్రమంలో బంతి నేలకు తాకినట్లుగా రిప్లేలో కనిపించింది. కానీ ఫీల్డ్ అంపైర్ ఔటిచ్చాడు. ఈ నిర్ణయంపై శ్రీలంక కోచ్‌లు, ఆటగాళ్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీలంక రెండో ఇన్నింగ్స్ సందర్భంగా మానవ్ సుతార్ వేసిన 22వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ నాలుగో బంతిని లాహిరు ఉడారా డిఫెన్స్ చేయగా బంతి గల్లీ వైపు లో-క్యాచ్‌గా వచ్చింది. అక్కడే ఉన్న ధ్రువ్ జురెల్ బంతిని అద్భుతంగా అందుకున్నాడు. రిప్లేలను పరిశీలించిన అంపైర్ బంతి కింద చేతివేళ్లు ఉన్నాయని ఔటిచ్చాడు. అయితే ఈ నిర్ణయంపై లాహిరు ఉడారా అసంతృప్తి వ్యక్తం చేశాడు. అసహనంగా క్రీజును వీడాడు. ప్రస్తుతం ఈ క్యాచ్‌కు సంబంధించిన ఫొటోలు, వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి.




## శ్రీలంక ఆటగాడి మెడకు తీవ్ర గాయం..

భారత్, శ్రీలంక మధ్య జరుగుతున్న తొలి టెస్ట్‌లో దురదృష్టకర ఘటన చోటు చేసుకుంది. మంగళవారం నాలుగో రోజు ఆటలో ఫీల్డింగ్ చేస్తూ శ్రీలంక ఫీల్డర్ దినేష్ చండీమల్ తీవ్రంగా గాయపడ్డాడు. బౌండరీ లైన్ వద్ద బంతిని ఆపే క్రమంలో అదుపుతప్పి కిందపడిపోయిన చండీమల్‌కు మెడతో పాటు కుడి భుజానికి బలమైన గాయమైంది. దాంతో అతన్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. నాలుగో రోజు ఆట తొలి సెషన్ ఆరంభంలోనే ఈ ఘటన చోటు చేసుకుంది. కేశర నువాంత వేసిన నాలుగో ఓవర్ ఆఖరి బంతిని కేఎల్ రాహుల్.. స్వీప్ షాట్‌తో డీప్ బ్యాక్‌వార్డ్ స్క్వేర్ లెగ్ దిశగా ఆడగా.. దినేష్ చండీమల్ పరుగెత్తుకుంటూ వచ్చి బంతిని ఆపే ప్రయత్నంలో కిందపడిపోయాడు. ఈ క్రమంలో అతని కుడి భుజం బలంగా నేలకు తాకడంతో మెడకు తీవ్ర గాయమైంది. ఫిజియోలు పరీక్షించి అతన్ని ఆసుపత్రికి తరలించారు. అయితే అతని స్కానింగ్ తీయించామని, అంతర్గత గాయాలు ఏమి లేవని శ్రీలంక క్రికెట్ బోర్డు ప్రకటించింది. కంకషన్ టెస్ట్‌లో చండిమాల్ విఫలమయ్యాడని, దాంతో అతను ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడని తెలిపింది. అతని స్థానంలో పసిందు సూర్య బండార ఆడుతాడని పేర్కొంది. కంకషన్ సబ్‌స్టిట్యూట్‌కు మ్యాచ్ రిఫరీ ఆమోదం తెలిపారని తమ ప్రకటనలో స్పష్టం చేసింది. దాంతో అనూహ్య పరిస్థితుల్లో సూర్య బండార అంతర్జాతీయ టెస్ట్‌ల్లోకి అరంగేట్రం చేశాడు. అయితే తన రాకను ఘనంగా చాటుకోలేకపోయాడు. 372 పరుగుల లక్ష్య ఛేదన కోసం శ్రీలంక రెండో ఇన్నింగ్స్ ప్రారంభించగా.. సూర్య బండార(0) గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. మానవ్ సుతార్ బౌలింగ్‌లో వికెట్ల ముందు దొరికిపోయాడు. మానవ్ సుతార్‌తో పాటు సిరాజ్, ప్రసిధ్ కృష్ణ సత్తా చాటడంతో శ్రీలంక 47 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. క్రీజులో కెప్టెన్ దనంజయ డిసిల్వా(24 బ్యాటింగ్), సోనాల్ దినుషా(8 బ్యాటింగ్) ఉన్నారు. భారత్ విజయానికి ఇంకా 6 వికెట్లు అవసరం కాగా.. శ్రీలంక 300 ప్లస్ రన్స్ చేయాల్సి ఉంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



# సినిమా

CINEMA



## జీ5లో స్ట్రీమింగ్ కానున్న జననాయకుడు

కోలీవుడ్ స్టార్ హీరో, ప్రస్తుత తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నటించిన ఆఖరి చిత్రం 'జన నాయగన్' తెలుగులో 'జన నాయకుడు' డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ పొలిటికల్ థ్రిల్లర్ సినిమా త్వరలోనే ఓటీటీ ప్రేక్షకులను అలరించనుంది. సెన్సార్ సమస్యలు మరియు వివిధ కారణాల వల్ల పలుమార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఎట్టకేలకు జూలై 23న థియేటర్లలో విడుదలైంది. థియేట్రికల్ రన్ పూర్తి చేసుకున్న ఈ మూవీని ప్రముఖ డిజిటల్ ఎ÷-లాట్‌ఫామ్ జీ5 (జిఇఇ5) సంస్థ అధికారికంగా ఓటీటీలోకి తీసుకువస్తోంది. ఆగస్టు 21వ తేదీ నుంచి ఈ సినిమా జీ5 వేదికగా స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక వెల్లడించారు మేకర్స్. తమిళంతో పాటు తెలుగు, మలయాళం, కన్నడ భాషలలో ఒకేసారి ఈ డిజిటల్ ప్రీమియర్ అందుబాటులోకి రానుంది. అయితే, హిందీ వెర్షన్ మాత్రం కొద్ది వారాల తర్వాత స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో పూజా హెగ్డే, మమిత బైజు, బాబీ డియోల్, ప్రకాష్ రాజ్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించగా, అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. విజయ్ కెరీర్‌లో చివరి సినిమా కావడంతో పాటు థియేటర్లలో ఈ చిత్రాన్ని మిస్సయిన అభిమానులు ఓటీటీలో చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.





## అక్టోబర్ 2న రానున్న సందీప్ కిషన్ సిగ్మా

కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు సీఎం విజయ్ తనయుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవు తున్న మోస్ట్ అంటెసిపేటెడ్ యాక్షన్ హీస్ట్ డ్రామా 'సిగ్మా'. టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ వచ్చింది. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా అధికారిక విడుదల తేదీని ప్రకటించారు. గాంధీ జయంతి కానుకగా అక్టోబర్ 2వ తేదీన ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఈ ప్రకటనతో పాటు విడుదల చేసిన సరికొత్త పోస్టర్‌లో సందీప్ కిషన్ మునుపెన్నడూ లేని విధంగా అత్యంత ఇంటెన్స్ లుక్‌లో కనికట్టు చేస్తున్నారు. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన టాలెంటెడ్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తుండగా, నూతన దర్శకుడి ప్రతిభకు తగ్గట్టుగా భారీ తారాగణం ఈ సినిమాలో భాగమైంది. ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు రాజు సుందరం, వర్సటైల్ యాక్టర్ సంపత్ రాజ్, శివ్ పండిట్, అన్బు దాసన్, యోగ్ జాపీ, షీలా రాజ్‌కుమార్ మరియు కిరణ్ కొండ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



## ఇరుముడికి యూ/ఎ సర్టిఫికెట్

టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా సంచలన చిత్రం 'ఇరుముడి' థియేట్రికల్ విడుదలకు సర్వం సిద్ధం చేసుకుంది. దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మరియు ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా 'యు/ఎ' సర్టిఫికేట్‌ను సొంతం చేసుకుంది. అలాగే సినిమా రన్‌టైమ్‌ను రెండు గంటల ఇరవై ఐదు నిమిషాల నిడివితో లాక్ చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రంలో రవితేజ పూర్తి భిన్నమైన, సరికొత్త పాత్రలో కనిపించనున్నారు. మధ్యతరగతి కుటుంబసభ్యుడిగా, కూతురు పాత్రలో నటించిన బేబీ నక్షత్రాతో ఆయన సాగే అనుబంధం ఈ సినిమాకు ప్రధాన భావోద్వేగ బలంగా నిలవనుంది. ముఖ్యంగా ఆల్కహాల్ వ్యసనంతో పోరాడే ఒక మధ్యతరగతి వ్యక్తి జీవితం, భవిష్యత్తులో అయ్యప్ప దీక్షను స్వీకరించి మాల ధరించిన తర్వాత ఎలాంటి ఆధ్యాత్మిక పరివర్తన చెందుతుందనే కోణంలో ఈ కథ సాగనుంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు**



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19:**

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు మాట్లాడుతూ, విచారణలు పూర్తైన కేసులకు సంబంధించిన డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేందుకు అవసరమైతే సెలవు రోజుల్లోనూ కార్యాలయ సిబ్బంది విధులు నిర్వహించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేసి, ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం హాజీపూర్ తహశీల్దార్‌తో కలిసి ముల్కల్ల గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపల్లి హామ్లెట్ ను సందర్శించి రీ-సర్వే ప్రక్రియ ప్రారంభంలో భాగంగా చేపడుతున్న గ్రామ సరిహద్దుల నిర్ధారణ పనులను పరిశీలించారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణ, రీ-సర్వేకు సంబంధించిన పనులను నిబంధనల ప్రకారం సమన్వయంతో చేపట్టి, ప్రక్రియను సక్రమంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కార్యాలయ గణపతి వద్ద అన్నదానం

**అన్నదానంలో పాల్గొన్న ఎస్పీ టి. శ్రీనివాసరావు ఐపీఎస్**



**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా జోగుళాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఐపీఎస్ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు, ప్రజలకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలను ప్రజలందరూ సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సమాజంలో సౌభ్రాతృత్వం, శ్రేయస్సు మరింత పెంపొందుతాయని అన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ కే. శంకర్, గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ టాటా బాబు, గద్వాల సీఐ శ్రీను, అలంపూర్ సీఐ వి. ప్రదీప్, ఆర్ఐలు నరేష్, వెంకటేష్, హరీఫ్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘుపతి నాయుడు, మీడియా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి దివీస్ సహకారం

**అక్షర కలం, చౌటుప్పల్**

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి దివిస్ లేబరేటరీస్ అందిస్తున్న సహాయం అభినందనీయమని సంస్థాన్ నారాయణపురం మండలం వాయిల్లపల్లి సర్పంచి అయితరాజు సరళ తెలిపారు.ఆ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో దివీస్ లేబరేటరీస్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచి సరళ మాట్లాడుతూ దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు,విద్యార్థులు కృషి చేయాలని కోరారు.ఉత్తమ విద్యతోనే విద్యార్థుల జీవితం బాగుపడుతుందని తెలిపారు.డాక్టర్ జయంత్ కుమార్,డాక్టర్ నరేష్ ల ఆధ్వర్యంలో 144 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఔషధాలు బలవర్ధక టానికులు సర్పంచి చేతులమీదుగా పంపిణీ చేశారు.విద్యార్థులకు రూ ఒక లక్ష 16 వేల 334 విలువైన 3033 నోట్ బుక్స్ ను విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అశోక్ రెడ్డి,దివిస్ ప్రతినిధి వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు,తదితరులు,పాల్గొన్నారు.




# జర్నలిస్టుల "ఇళ్ల స్థలాల పోరాటానికి" వెల్లువెత్తిన మద్దతు

## వారం రోజుల్లో సీఎం దృష్టికి నల్లగొండ జర్నలిస్ట్ ల ఇళ్ల స్థలాల సమస్య

## డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాస్ నేత

## ఇంటి స్థలంతో పాటు 10 లక్షలు కేటాయించాలి

## మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

## రెండవ రోజు దీక్షలకు సిపిఎం మద్దతు

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

నల్లగొండ నగర జర్నలిస్టుల దశాబ్దాల కల అయిన ఇంటి స్థలాల సమస్యను వచ్చే వారంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని నల్లగొండ జిల్లా డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాస నేత హామీ ఇచ్చారు. టియుడబ్ల్యూ జె ( ఐజెయు ) నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణ జర్నలిస్టుల స్థలాల కోసం చేపట్టిన రెండో రోజు దీక్షకు శనివారం నాడు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల ప్రజల కోసం జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించడానికి జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల తో కలిసి నల్లగొండ జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. జర్నలిస్టులు అడుగుతున్న ఇళ్లస్థలం న్యాయబద్ధమైనదని, అందులో ధర్మం ఉందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం చేయాల్సిన బాధ్యత తాము చేపట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానన్నారు. జర్నలిస్టులు సమాజానికి బ్యాక్ బోన్ పిల్లర్ల వంటి వారన్నారు. నల్లగొండలో జర్నలిస్టులు నిర్వహిస్తున్న దీక్షల వేదిక నుంచే సీఎం రేవంత్ రెడ్డికి రెండు చేతులు జోడించి కోరుతున్నానని, నల్లగొండలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం తానే ముందు ఉండి పరిష్కారమయ్యే దిశగా కృషి చేస్తానన్నారు. జర్నలిస్టులకు ఇంటి స్థలం పొందడం ఆత్మగౌరవం అన్నారు.

**-- స్థలాలు ఇచ్చి రూ. 10 లక్షలు ఇవ్వాలి ...**

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తక్షణమే నల్లగొండ పట్టణ జర్నలిస్టులకు ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు, ప్రతి జర్నలిస్ట్ కు ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం తరఫున రూ.10లక్షలు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. టియూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో నల్లగొండ నగర జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం చేపట్టిన రెండవ రోజు దీక్షలకు సంఘీభావము ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను శాసన సభ్యునిగా ఉన్న కాలంలో 113 మందికి ఇళ్ల స్థలాల పట్టాలకై... డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమీపంలో నాలు ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగిందని ప్లాట్లు కూడా విభజించడం జరిగిందని అన్నారు. జర్నలిస్టులు అందరి దగ్గర దరఖాస్తులు కూడా స్వీకరించామని.. ఈలోగా ఎన్నికలు రావడంతో పట్టాల పంపిణీ ప్రక్రియ ఆగిపోయిందని తెలియజేశారు. న్యాయమైన మీ కోరికను తీర్చవలసిన బాధ్యత నేటి మంత్రి, జిల్లా కలెక్టర్ పై ఉన్నదని, రెడీగా ఉన్న ప్లాట్లను ఫైల్ తెప్పించుకొని అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చే యాలని కోరారు.రాజకీయంగా ఎదిగి, ఉన్నత పదవుల్లో ఉన్నవారు అధికారంలోకి రాగానే జర్నలిస్టులను మర్చిపోతున్నారని.. మీకు న్యాయంగా









రావలసిన ఇళ్లస్థలాల కోసం పోరాటం ఉధృతం చేయాలని సూచించారు. మీకు ఇండ్ల స్థలాలు దక్కేవరకు ప్రభుత్వం పై పోరాటం చేయాలని అందుకు బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ మాజీ శాసనసభ్యుని గా తన సహకారం ఎప్పుడూ ఉంటుందని, మీకోసం ఎక్కడికి రావడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు.

**రిలే నిరాహార దీక్షకు సీపీఎం మద్దతు...**

టియుడబ్ల్యూజె ఐజెయూ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, సీపీఎం పార్టీ నాయకులు దండంపెల్లి సత్తయ్య , కేవిపిఎస్ జిల్లా నాయకుడు పాలడుగు నాగార్జున సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణించాలని అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ న్యాయమైనదని, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షకు తమ పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు)
నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రదానకార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, యూనియన్ నాయకులు దోటి శ్రీనివాస్, మాధురి యాదగిరి, జిల్లా యాదయ్య, ఆశ్వక్ అహ్మద్, అబ్బోజు మదనాచారి, పిట్టల రామకృష్ణ, వంగాల శ్రీనివాసరెడ్డి, మహేశ్వరం రాంప్రసాద్, కత్తుల యాదగిరి, చింత యాదగిరి, సయ్యద్, సోమ చంద్రశేఖర్, తెలగమల్ల దశరథ, ఉయ్యాల లింగయ్య గౌడ్, రమేష్, జాజాల కృష్ణ, రమేష్, చెనగోని గిరిప్రసాద్, మేకల వెంకటరెడ్డి, రెడ్డిపల్లి యాదగిరి, చేపూరి రవి, సుధాకర్, వెంకన్న, సూరారపు రాంప్రసాద్, నగరా భాస్కర్, కంది సూర్యనారాయణ, అశోక్, గంగాధర వెంకటేశ్వర్లు, స్వామి, తదితరులు దీక్షలో పాల్గొన్నారు.

# బీబీనగర్ మండలంలో వైభవంగా హనుమాన్ యూత్ వినాయక పూజలు

**-- పాల్గొన్న గోలి ప్రణీత పింగళిరెడ్డి దంపతులు**

**అక్షరకలం బిబినగర్**

?బీబీనగర్ మండల కేంద్రంలోని ఇస్రాయిపల్లి కుంట్లకు చెందిన 'హనుమాన్ యూత్' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శనివారం ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీబీనగర్ మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ గోలి ప్రణీత పింగళిరెడ్డి దంపతులతో పాటు బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ?ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, పింగళి అన్న సేవాదళ్ అధ్యక్షుడు ఎండీ మోయిన్, తెలుగుల నరేందర్, మహేష్, సదానంద గౌడ్, బీబీనగర్ పాలకవర్గ సభ్యులు మరియు హనుమాన్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలల్లో విద్యార్థులకు హెచ్‌సీ రవీందర్‌రెడ్డి, నరేష్ అవగాహన

**అక్షరకలం బిబినగర్**

యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ అక్షంష్ యాదవ్, ఐపీఎస్ గారి మార్గదర్శకాల ప్రకారం శనివారం బిబినగర్ మండల కేంద్రంలోని మోంటిస్సోరి హైస్కూల్‌లో షీ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెడ్ కానిస్టేబుల్ రవీందర్ రెడ్డి, కానిస్టేబుల్ నరేష్ హాజరై మాట్లాడారు. బాల్య వివాహాల నిరోధం, సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తత, పోక్సో చట్టం, సైబర్ క్రైమ్ నేరాలు, మానవ అక్రమ రవాణా, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. అలాగే గుడ్ టచ్ - బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, చైల్డ్ సెక్సువల్ అబ్యూస్, జెండర్ సెన్సిటైజేషన్, లోన్ యాప్స్ మోసాలు, ట్రాఫిక్ నిబంధనలు మరియు మైనర్ డ్రైవింగ్ ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. ఆపద సమయంలో పోలీసు సహాయం కోసం 112, సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్ నంబర్లను ఉపయోగించుకోవాలని సూచించారు. ?ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లహరి, వైస్ ప్రిన్సిపాల్ జోమన్, ఉపాధ్యాయులు నోముల శివశంకర్, గ్రేసీ తోమస్, శ్రీదేవి, రమ, పూజ, పాఠశాల సిబ్బందితో పాటు దాదాపు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# పల్లెల్లో మత్తు వ్యాపారం జోరు..

# పట్టించుకునేదెవరు?

## నాటుసారా, అక్రమ మద్యం విక్రయాలపై స్థానికుల ఆందోళన

## యువత భవిష్యత్తుపై ప్రభావం

## ఎక్సైజ్ శాఖ నిఘా పెంచాలంటున్న ప్రజలు

**తుంగతుర్తి, సెప్టెంబర్ 19 ( అక్షర కలం ):**

పండుగలు వచ్చాయంటే పల్లెల్లో సందడి పెరగాల్సిన సమయంలో.. కొన్ని గ్రామాలు, తండాల్లో అక్రమ మద్యం, నాటుసారా విక్రయాలు పెరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.కొన్ని ప్రాంతాల్లో తెల్లవారుజామునే నాటుసారా విక్రయాలు ప్రారంభమవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.దీంతో యువతతో పాటు మధ్య వయస్కులు సైతం మద్యానికి బానిసలవుతున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది.

**ఉదయం నుంచే మద్యం విక్రయాలా?**

నియోజకవర్గ పరిధిలోని కొన్ని గ్రామాలు, తండాల్లో ఉదయం నాలుగు గంటల నుంచే నాటుసారా విక్రయాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. నాటుసారా తయారీకి అవసరమైన బెల్లం, పట్టిక వంటి ముడి పదార్థాల రవాణా, విక్రయాలపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.మరికొన్ని ప్రాంతాల్లో ఇళ్లలోనే నాటుసారా తయారు చేసి విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితిపై నిరంతర నిఘా ఏర్పాటు చేసి, అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

**మద్యం మత్తులో కుటుంబాలు ఛిన్నాభిన్నం**

చిన్న వయసులోనే మద్యం, నాటుసారాకు అలవాటు పడుతున్న యువతలో కొందరు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు చెబుతున్నారు. మద్యం కోసం అధికంగా డబ్బు ఖర్చు చేయడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితులు దెబ్బతింటున్నాయని, భార్యాభర్తల మధ్య గొడవలు, కుటుంబ కలహాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కొన్ని కుటుంబాల్లో మద్యానికి సంబంధించిన అనారోగ్య సమస్యలు, ప్రమాదాల కారణంగా



యువకులు ప్రాణాలు కోల్పోవడంతో వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. ముఖ్యంగా చిన్న వయసులోనే భర్తలను కోల్పోతున్న మహిళల పరిస్థితి విషాదకరంగా మారుతోందని అంటున్నారు.

**మద్యం మాత్రమే కాదు.. ఇతర మత్తు పదార్థాలపైనా నిఘా అవసరం**

నాటుసారాతో పాటు పొగాకు ఉత్పత్తులు, గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగంపై కూడా అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.యువతలో మత్తు పదార్థాల వినియోగం పెరగకుండా పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచిస్తున్నారు.పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉండటంతో వాటి విక్రయాలపై కూడా సంబంధిత శాఖలు నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**పండుగల వేళ ప్రమాదాలు పెరగకుండా చర్యలు అవసరం**

పండుగల సమయంలో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మద్యం సేవించి వాహనాలు నడపడం కారణంగా పలువురు ప్రమాదాలకు గురైన ఘటనలను గుర్తుచేస్తూ, పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలని కోరుతున్నారు.

**ఎక్సైజ్ తనిఖీలు మరింత కఠినం చేయాలి**

నాటుసారా తయారీ, అక్రమ మద్యం విక్రయాలపై ఎక్సైజ్ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో తనిఖీలు నామమాత్రంగానే జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అంటున్నారు.అధికారుల తనిఖీలకు ముందే సమాచారం చేరుతుందనే ఆరోపణలు కూడా స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారుల నుంచి స్పష్టమైన వివరణ వెలువడాల్సి ఉంది.అక్రమ మద్యం తయారీ, విక్రయాలపై ఎలాంటి ఒత్తిళ్లకు తావులేకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**యువత భవిష్యత్తును కాపాడేందుకు సమష్టి చర్యలు**

నాటుసారా, అక్రమ మద్యం, గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని నియంత్రించేందుకు ఎక్సైజ్, పోలీస్, వైద్య, గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయంతో పనిచేయాలని ప్రజలు కోరుతున్నారు.ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అక్రమ విక్రయాలపై నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని సూచిస్తున్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనపై దృష్టి సారించి, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

# ఘనంగాఎల్బీ స్టేడియము "ఖేలో గణేశా "నిమజ్జనం



**హైదరాబాద్ కరస్పాండెంట్: ( అక్షర కలం : సెప్టెంబర్ 19)**

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'ఖేలో గణేశా' వినాయకుడి నిమజ్జన కార్యక్రమం శనివారం ఉద్యోగుల సందడి, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, కోచ్‌లు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందోత్సవాల మధ్య వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వినాయకుడి లడ్డు వేలం పాటలో ఉద్యోగి వెంకటేష్ ?41,116లకు లడ్డూను దక్కించుకున్నారు. కార్యక్రమంలో అధికారులు, కోచ్‌లు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం



**ఆత్మకూర్( ఎం) అక్షర కలం**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం). మండలం పల్లెర్ల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తండ మంజుల నర్సింహ గౌడ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని కోరారు . మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులను కోరారు . పోషణ మాసం సందర్భంగా పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు . ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ జి వాణిశ్రీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి కృష్ణవేణి వార్డు సభ్యురాలు పొడుగు భార్గవి సత్యనారాయణ , అంగన్వాడీ టీచర్లు మేడి మాధవి , నాయిని అండాలు కానుకట్ల మేఘలత , ఆశ కార్యకర్తలు పొడుగు చంద్రకళ , ఏలూరి కవిత , గర్భిణీ స్త్రీలు , బాలింతలు , చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు .

# జిల్లాలో తాత్కాలికంగా కేంద్రీయ విద్యాలయాన్ని ప్రారంభించేందుకు అనువైన పాఠశాల భవనాలను గుర్తించాలి .....

**- జిల్లా అధికారులకు ఆదేశాలు....**

**- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్....**

**మెదక్, సెప్టెంబర్ 19(అక్షరకలం)**

శనివారం కలెక్టరేట్ చాంబర్లో కేంద్రీయ విద్యాలయ డిప్యూటీ కమిషనర్ , సంతోష్ కుమార్ , అసిస్టెంట్ కమిషనర్ ఎ.ఎ. ఇజ్రాయల్, అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, తో కలిసి సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుపై సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా విద్యా వసతులను పెంచేందుకు క్రమంగా కొత్త విద్యాలయాలను మంజూరు చేస్తోంది అని ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేసిందని , మెదక్ జిల్లాలో నూతన కేంద్రీయ విద్యాలయ నెలకొల్పేందుకు హవేలీ ఘనపూర్ మండలంలో వై పి ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ పరిసర ప్రాంతాలలో 06 ఎకరాల స్థలాన్ని గుర్తించడం జరిగిందన్నారు. అందులో భాగంగా మెదక్ జిల్లాలో కేంద్రీయ విద్యాలయాన్ని తాత్కాలికంగా ప్రారంభించేందుకు అనువైన విద్యాలయ భవన సముదాయాలను గుర్తించాలని, గుర్తించిన వెంటనే కేంద్రీయ విద్యాలయం తాత్కాలికంగా ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని నూతన కేంద్రీయ విద్యాలయం నిర్మాణం పూర్తయిన వెంటనే తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయాన్ని నూతన భవనాల్లోకి తరలించే విధంగా భవిష్యత్తులో చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు మెదక్ పట్టణంలో కేంద్రీయ విద్యాలయ నెలకొల్పడానికి భవనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, గణాంక అధికారి నవీన్, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# టియూడబ్ల్యూజె (ఐజెయూ) ఆధ్వర్యంలో 21న హెల్త్ క్యాంప్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఈ నెల 21న సోమవారం ఉదయం 10 గంటలకు టియూడబ్ల్యూజె (ఐజెయూ) ఆధ్వర్యంలో జర్నలిస్టులకు హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు టియూడబ్ల్యూజె (ఐజెయూ) ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నామా పురుషోత్తం, శీలం శ్రీనివాస్, కోశాధికారి పిన్ని సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యశోద క్లినిక్ సెంటర్ లో యశోద హాస్పిటల్ వైద్యులచే పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని అదనపు కలెక్టర్(రెవెన్యూ)



శ్రీనివాసరెడ్డి ప్రారంభించనున్నారని, ఈ కార్యక్రమానికి జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి గౌస్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ ఖాదర్ బాబా, టియూడబ్ల్యూజె (ఐజెయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఇంకా యూనియన్ రాష్ట్ర, జిల్లా, నగర బాధ్యులు, నాయకులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ. శిబిరం లో గుండె పరీక్షలతో పాటు ఇతర జనరల్ వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. 21న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగే ఈ వైద్య శిబిరాన్ని జర్నలిస్ట్ మిత్రులు తమ కుటుంబ సభ్యులతో వచ్చి వినియోగించుకోగలరని కోరారు.

# అస్వస్థతకు గురైన విద్యార్థినులను పరామర్శించిన ఆర్డీవో

**(అక్షర కలం, నారాయణపేట, సెప్టెంబర్,19)**

ధన్వాడ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్/కాలేజ్ బాలికల హాస్టల్‌లో శనివారం ఉదయం కలుషిత అల్పాహారం తీసుకున్న పలువురు విద్యార్థినులు అస్వస్థతకు గురై జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆర్డీవో రమేష్



ఆసుపత్రిని సందర్శించి విద్యార్థినులను పరామర్శించారు.ప్రతి విద్యార్థిని వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆర్డీవో, మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఘటనపై సమగ్ర విచారణ చేపట్టినట్లు ఆర్డీవో తెలిపారు. విచారణ అనంతరం బాధ్యులైన వంట ఏజెన్సీని, కేర్‌టేకర్/వార్డెన్ ను తొలగించినట్లు వెల్లడించారు. కాగా విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా, మెరుగ్గా ఉందని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ తెలిపారు.

# టీఎన్జీవో హౌసింగ్ కాలనీ నస్పూర్ శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి వద్ద 5వ రోజు మహా అన్న దానం

. ఈ రోజు టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ నస్పూర్ లో శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి వద్ద శ్రీమతి శ్రీ ముసుకుల రజిత కుమార స్వామి . శ్రీమతి శ్రీ జోగుల శ్రీదేవి ప్రభాకర్ పుణ్య దంపతులలి గార్లచే 5వ రోజు మహా అన్న దానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు లిశ్రీ గడియారం శ్రీహరి.గారు మాట్లాడుతూ 6 టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కాలనీ నస్పూర్ లో శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి వద్ద 5వ రోజు మహా అన్నదానం చేసిన శ్రీమతి శ్రీ ముసుకుల రజిత కుమార స్వామి మరియు శ్రీమతి శ్రీ జోగుల శ్రీదేవి ప్రభాకర్ గార్ల పుణ్య దంపతులకు శ్రీ సిద్ధి వినాయకుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని తెలపడం జరిగినది. మరియు టీఎన్జీవో హౌసింగ్ కాలనీ శ్రీ సిద్ధి వినాయక మండలి లో నవరాత్రులను పురస్కరించుకొని ప్రతిరోజు మధ్యాహ్నం మహా అన్నదానం మరియు సాయంత్రం అల్పాహారం దాతల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపడం జరిగినది.తదుపరి టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు శ్రీ గడియారం శ్రీహరి గారి ఆధ్వర్యంలో మహా అన్నదానం చేసిన శ్రీమతి శ్రీ ముసుకుల రజిత కుమార స్వామి మరియు శ్రీమతి శ్రీ జోగుల శ్రీదేవి ప్రభాకర్ గార్ల పుణ్య దంపతులకు ఘనంగా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ తరపున సన్మానం చేయడం జరిగినది. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ ఉత్సవ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్ష ,కార్యదర్శులు గుండేటి యోగేశ్వర్ గారు . కస్తూరి నాగేశ్వర్ గారు టి ఎన్ జి ఓ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి శ్రీ హబీబ్ హుస్సేన్ గారు ఉపాధ్యక్షులు సైశీడ్ల మొండయ్య గారు టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ నాయకులు పుప్పాల హనుమంత రావు గారు పొన్న మల్లయ్య గారు శ్రీపతి బాపురావు గారు బొడ్డు శ్రావణ్ కుమార్ గారు భూముల రామ్మోహన్ గారు తిరుపతి రెడ్డి గారు సునీత గారు ఎన్. సత్యనారాయణ గారు టి.తిరుపతి గారు రాంకుమార్ గారు ప్రసాద్ గారు ఉషన్నగారు టీఎన్జీవో కాలనీనాయకులు,మహిళలు పాల్గొన్నారు.



# సుందరయ్య నగర్ సమస్యలు పరిష్కరించాలని ఇందిరా నగర్ జీపి సర్పంచ్,కార్యదర్శి లకు వినతి పత్రాన్ని అందజేసిన సిపిఎం నేతలు.



**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-**

ఇల్లందు మండలంలోని పట్టణ శివారు ప్రాంతమైన స్థానిక ఇందిరా నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని సుందరయ్య నగర్ లో సీపీఎం పార్టీ అధ్వర్యంలో సర్వే చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ కి వెళ్లి సర్పంచ్ పాయం లలిత, పంచాయితీ కార్యదర్శి నాగమణి లను శుక్రవారం సిపిఎం నేతలు కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం శాఖా కార్యదర్శి కొడెమ్ బోస్ అధ్యక్షతన జరిగిన సభలో సీపీఎం పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, ఇల్లందు పార్టీ కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ సుందరయ్య నగర్ లో సింగరేణి ప్రధాన కాలువ ప్రవహిస్తున్నదని సింగరేణి సంస్థ ద్వారా ఈ కాలువను నిర్మించాలని అప్పటి వరకు కాలువ లో పేరుకుపోయిన శిల్ట్ చెత్త చెదారం,ప్లాస్టిక్ కవర్లు, పిచ్చి మొక్కలు తొలగించాలని , మిషన్ భగీరథ వారం 4రోజులు పంపులురావడం లేదని దానికి ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలని సిపిఎం నేత కోడం బోస్ వివరించారు. పాత పైప్ లైన్లు తొలగించి కొత్తవి వేయాలని, డౌన్ ఏరియా లో 4కరెంటు స్థంబాలు ఏర్పాటు చేయాలని, రోడ్డు కు ఇరువైపులా పిచ్చి మొక్కలు, ఖాళీ ఇళ్లలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని, కోతులు, కుక్కల బెడదను నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో 3వ వార్డు సభ్యులు సోమ సుజాత, 4వార్డు సభ్యులు శ్రీకాంత్ పాసి, సీపీఎం సీనియర్ నాయకులు అబ్బాస్ సోమ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దానవాయి గూడెం నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా మహా అన్నదానం..

## - కాంగ్రెస్ నేత "చల్లా కృష్ణను" ఘనంగా సత్కరించిన బొడ్రాయి యూత్ అసోసియేషన్..

**అక్షర కలం/ దానవాయిగూడెం:**





పాలేరు నియోజకవర్గంలో 59వ,డివిజన్ దానవాయిగూడెం లో గణనాధుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం బొడ్రాయి యూత్ అసోసియేషన్ మహా అన్నదాత "చల్లా కృష్ణను" ఘనంగా సత్కరించారు బొడ్రాయి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన "చల్లా కృష్ణ " దానవాయిగూడెం ప్రజలందరూ స్వామివారి దీవెనలు నిండుగా ఉండాలని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను, కృపను పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో కాలనీవాసులు,ప్రజలు, భక్తులు, ఆరోగ్యంగా సంతోషంగా జీవించాలని వారు అన్నారు అనంతరం భక్తులకు కాలనీవాసులకు ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాయకులు కాలనీవాసులు మహిళలు యువత భక్తులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 16 వార్డు గణేష్ మండపం వద్ద ఘనంగా అన్నదాన కార్యక్రమం.

## ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్మిత్ర డానియల్, కోరం లక్ష్మి.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-**

ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో శ్రీ విఘ్న గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మి స్థానిక కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి సతీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ విఘ్న గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ ని, ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మి ని, స్థానిక కౌన్సిలర్ ఉల్లింగ విజయలక్ష్మి సతీష్ ని శాలువాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు.శ్రీ విఘ్న గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తులకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘం సీనియర్ నాయకురాలు మడుగు వెంకటలక్ష్మి, వార్డు మహిళా అధ్యక్షురాలు వుట్ల జ్యోతి, వార్డు ప్రధాన కార్యదర్శి రోజా, రాజేష్, రావూరి వెంకట్, నమవరపు సంతోష్, నమవరపు శ్యామ్, ఇదుల ముత్తయ్య, శేఖర్, రవి, నవ్యతో పాటు శ్రీ విఘ్న గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# గురుకుల విద్యాలయాల్లో నాసిరకం సరుకుల పంపిణీ

## పేద బిడ్డల కడుపు కొడుతున్న 'నేకాఫ్' కాంట్రాక్ట్ దందా

## రూ. 900 కోట్ల గురుకుల విద్యాలయాల అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

## అమ్మలా ఆదరించాల్సిన ప్రభుత్వమే నాసిరకం కూటితో విషం చిమ్ముతోంది

## తెలంగాణ బిసి, ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్ట్ జేఏసీ జిల్లా కన్వీనర్ ఉదయ్ స్వేరో వారియర్ ఆగ్రహం

**అక్షర కలం/ఖమ్మం, ప్రతినిధి:**

సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో చదువుకుంటున్న రెక్కాడితే గానీ డొక్కాడని పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల పిల్లల భవిష్యత్తుతో ప్రభుత్వం రాక్షసంగా ఆడుకుంటోందని తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ కాంట్రాక్ట్ జేఏసీ జిల్లా కన్వీనర్ ఉదయ్ స్వేరో వారియర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గురుకుల విద్యార్థుల తల్లిదండ్రుల సంఘం, స్వేరోస్ నెట్వర్క్, భీమ్ వారియర్స్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులు తమ బిడ్డలు బాగా చదువుకొని, పౌష్టికాహారం తిని ప్రయోజకులు అవుతారన్న నమ్మకంతో గురుకులాలకు పంపితే, ప్రభుత్వం మాత్రం కాసుల కక్కుర్తి కోసం కల్తీ సరుకులు పంపిణీ చేస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

?బ్లాక్ లిస్ట్లో ఉన్న 'నేకాఫ్' అనే సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా రూ. 900 కోట్ల నిత్యవసర సరుకుల కాంట్రాక్టును కట్టబెట్టడం వెనుక భారీ కుంభకోణం దాగి ఉందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఈ జీవో నెం. 17ను రద్దు చేసి, ఈ దందాలపై 'సిట్' ఏర్పాటుచేసి, హైకోర్టు సిట్టింగ్ జడ్జితో పూర్తి స్థాయి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.





### కల్తీ ఆహారంతో క్యాన్సర్ ముప్పు : జీవో 17తో వికేంద్రీకరణకు ముగింపు

విద్యార్థులకు అందించే ఆహారంలో బ్రాండ్ లేని నాసిరకం గోధుమపిండి, గంటసేపైనా ఉడకని ఆఫ్రికన్ పప్పులు, కల్తీ నూనెలు సరఫరా చేస్తున్నారని నాయకులు మండిపడ్డారు. మార్కెట్లో కేజీ రూ. 50 ఉండే గోధుమపిండిని రూ. 66కి, రూ. 40 ఉండే చక్కెరను రూ. 60కి, రూ. 221 ఉండే ఎండుమిర్చిని రూ. 350 చొప్పున అధిక ధరలకు చూపిస్తూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ నాసిరకం, కల్తీ ఆహారం తినడం వల్ల విద్యార్థులు పౌష్టికాహార లోపంతో పాటు మానసిక ఆందోళనలు, శరీర ధృఢత్వం కోల్పోవడం, చివరికి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.?సంక్షేమ అధికారులు, ప్రిన్సిపాళు ,, విద్యార్థులు, తల్లిదండ్రులతో కూడిన కమిటీల ద్వారా నాణ్యమైన సరుకులు వచ్చాయో లేదో పరిశీలన చేసేవారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ కమిటీలను రద్దు చేసి సెంట్రలైజ్డ్ టెండర్ల పేరిట చిరు వ్యాపారుల పొట్ట కొడుతోందని విమర్శించారు. అధిక ధరల వల్ల విద్యార్థులకు వారానికి ఐదు రోజులు ఇవ్వాల్సిన గుడ్లను రెండు, మూడు రోజులకు కుదించి, అవి కూడా నాసిరకం (తక్కువ గ్రేడ్) గుడ్లను అందిస్తున్నారని ఆవేదన చెందారు.

### అదృశ్య శక్తుల చేతిలో 'నేకాఫ్'.. రద్దు చేయకపోతే ప్రజాక్షేత్రంలో ఉద్యమం ఖాయం

గతంలో ప్రభుత్వ మార్క్ఫెడ్ డిపార్ట్మెంట్ చేత బ్లాక్ లిస్ట్లో పెట్టబడిన 'నేకాఫ్' సంస్థకు ఏ ప్రాతిపదికన మళ్లీ టెండర్లు ఇచ్చారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని నాయకులు నిలదీశారు. అసలు నేకాఫ్ వెబ్సైట్లో బాధ్యుల పేర్లు ఉండవని, దానికి ఎండీ ఎవరో, అసలు కార్యాలయం ఎక్కడ ఉందో ఎవరికీ తెలియదని తెలిపారు. శ్రీనివాసరావు, మస్తాన్ రావు అనే వ్యక్తులు తెరవెనుక ఉండి ముడుపులు అప్పగించే పనిలో పడ్డారని, అధికారుల సమక్షంలోనే ఈ దోపిడీ జరుగుతోందని వారు ఆరోపించారు. ?తక్షణమే నాసిరకం సరుకుల కాంట్రాక్టును వెనక్కి తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లా వేదికగా విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉపాధ్యాయ, ప్రజా సంఘాల మద్దతుతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జేఏసీ కో-కన్వీనర్ కంకణాల శ్రీనాథ్, స్వేరోస్ సీనియర్ నాయకులు దామెర్ల పృథ్వి రాజ్, బక్క వెంకటేశ్వర్లు, తల్లిదండ్రుల సంఘం జిల్లా అధ్యక్షుడు నారపోగు నాగయ్య, కొండ్రు రామచంద్రు, సోలెపోగు శ్యాంసుందర్, హాస్టల్స్ నాయకులు సాయి, ప్రేమ్ కుమార్, బహుజన నాయకుడు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనాని కి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి . కలెక్టర్ అంకిత్,

**అక్షర కలం / భద్రాచలం**





భక్తులకు ఏటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి.శ్రీసీతారామచంద్ర స్వామీ దేవాలయ ఆలయ పునః నిర్మాణాలు నాణ్యతతో సకాలంలో పూర్తిచేయాలి.దేవాలయంలో నిర్మాణాలు భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట్ తో కలిసిన పరిశీలించిన జిల్లా కలెక్టర్

భద్రాచలం పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా, శాంతియుతంగా, సురక్షితంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేపెట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.శనివారం భద్రాచలం గోదావరి నది తీర ప్రాంతంలో నిమజ్జన ఘాట్ల వద్ద జరుగుతున్న నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు.నిమజ్జనానికి లాంచీలు బారికేడింగ్, లైటింగ్, సీ.సీ కెమెరాల పర్యవేక్షణ, తాగునీరు, వైద్య బృందాలు, గజ ఈతగాళ్లు వంటి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ వివరించారు. నదీ తీర ప్రాంతంలో ఎటువంటి అపశృతి జరగకుండా విస్తృతంగా, భద్రతతో కూడిన రక్షణ చర్యలు చేపట్టాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట్ , డీఎస్పీ అరుణ్ కుమార్ లకు సూచించారు. ఈ నెల 24,25,26 వ తేదీల్లో జరిగే నిమజ్జనానికి పోలీస్,రెవెన్యూ, రవాణా,వైద్య ఆరోగ్య,అగ్నిమాపక, అటవీ,ఇరిగేషన్,దేవాదాయ,పంచాయతీ శాఖల అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షించి ఉన్నతాధికారులకు సమాచారం అదించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వినాయక నిమజ్జనానికి భద్రాచలం రానున్నారని తెలిపారు.నిర్దేశించిన ప్రదేశాలలోనే వినాయక నిమజ్జనం చేయాలని,ప్రణాళికా బద్ధంగా పనిచేసేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. వాహనాలను నిర్దిష్ట పార్కింగ్ ప్రాంతాల్లోనే నిలపాలని, చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు నదీ ఘాట్ ప్రాంతంలో జాగ్రత్తలు పాటించాలని భక్తులకు సూచించారు. మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమాలకు రాకూడదని, విగ్రహాల నిమజ్జనం క్రమపద్ధతిలో జరగాలని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. భక్తులకు, గణేశ మండపాల నిర్వాహకులు వినాయక విగ్రహాల ఊరేగింపులో భక్తులు క్రమశిక్షణతో వ్యవహరించాలని, పెద్ద సంఖ్యలో గుంపులు ఏర్పడి అల్లర్లు చేయకుండా శాంతియుతంగా ఊరేగింపులు నిర్వహించాలన్నారు. ఊరేగింపుల సమయంలో డీ.జేలు, అధిక శబ్దపూరిత మ్యూజిక్ వాడకూడదని, ట్రాఫిక్కు ఆటంకం కలిగించకుండా మున్సిపల్, పోలీస్ శాఖల సూచనల మేరకు మాత్రమే ఊరేగింపులుకొనసాగించాలన్నారు.జిల్లా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, క్రమశిక్షణతో, శాంతియుతంగా వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.అనంతరం దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పున నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.ఉత్తర ద్వార దర్శనం,

చిత్రకూట మండపం పరిసరాలను,గోశాలప్రాంతాన్నీ,అన్నదాన సత్రం,విస్తా కాంప్లెక్స్, శివాలయానికి వెళ్లే మార్గం, రామాలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు మాడవీధులను, పరిసర ప్రాంత అభివృద్ధి నిర్మాణ పనులనుక్షేత్రస్థాయిలోపరిశీలించారు. అభివృద్ధికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్స్ ను ఆలయ నిర్మాణ పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలనితెలియజేసారు.ఎటువంటి నాణ్యతా లోపాలు లేకుండా, దశాబ్దాల కాలం పాటు నిర్మాణాలు ప్రతిష్టంగా ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాల ప్రారంభంలోపు గోదావరి పరివాహక ప్రాంతంలో గల గోదావరి ఘాట్లు నిర్మాణాలు అభివృద్ధి పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ,డీఎస్పీ అరుణ్ కుమార్,పంచాయతీ ఈ.ఓ శ్రీనివాస్ రావు, దేవాలయ ఈ.వో దామోదర్ రావు,ఎం.వీ.ఐ సంఘం వెంకట పుల్లయ్య,ఇరిగేషన్ ఏ.ఈ.ఈ లు రవితేజ, గణేష్, ఐ.టీ.సీ ప్రతినిధులు చెంగల్ రావు, దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల సామాజిక, ఆర్థిక మరియు విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని....

## - తెలంగాణ మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్టర్ అబ్దుల్ అమీద్......

**మెదక్, సెప్టెంబర్ 19(అక్షర కలం)**

శనివారం మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్ కార్యాలయ వీడియో సమావేశ హాల్లో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవోలు, తాసిల్దారులు మైనారిటీ సంక్షేమ అధికారులతో జిల్లాలో మైనార్టీలకు అమలవుతున్న పథకాలు, షాదీ ముబారక్, కళ్యాణ్ లక్ష్మి, విద్యార్థులకు స్కాలర్షిప్ షాది ఖానాలు సంబంధిత అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్టర్ అబ్దుల్ అమీద్ మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారుల దరఖాస్తులను పరిష్కరించి, ఎంక్వైరీ నిర్వహించి, వారికి లబ్ధి చేకూర్చాలన్నారు, అలాగే మైనారిటీ విద్యార్థుల స్కాలర్షిప్ అందించే విషయంలో ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం ముందుకు పోవాలన్నారు జిల్లా పరిధిలోని మైనారిటీ విద్యాసంస్థలు మరియు వక్ఫ్ భూముల రక్షణకు సంబంధించిన అన్ని విషయాల్లో పురోగతి కనపడాలన్నారు.మైనారిటీ సంక్షేమ శాఖకు కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని మరియు అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని అన్నారు. నిరుద్యోగ మైనారిటీ యువత, మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు సబ్సిడీ రుణాలు మరియు ఆర్థిక సహాయం అందించే లా చర్యలు తీసుకోవాలన్నారు షాదీ ఖానాల నిర్మాణం విషయంలో పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మైనారిటీ సంక్షేమ అధికారి ఉపేందర్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, తూప్రాన్ బాలయ్య, నర్సాపూర్ రామకృష్ణ, సంబంధిత తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955